



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 21 జూన్ 2025 పేజీలు 12

### డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా
# పరిశుభ్రత పాటించాలి
### జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి ) : డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రజలు పరిశుభ్రత పాటించాలని జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి.కర్ణన్ నగర వాసులను కోరారు. శుక్రవారం కమీషనర్ ముషీరాబాద్ సర్కిల్ గాంధీ నగర్, అరుంధతి కాలనీ, కవాడిగూడ పాఠశాల, ఇందిరా పార్కు లను సందర్శించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా వ్యాధికి గురికాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు సూచించారు. ఇంట్లో, ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

మిగతా 2లో

### నిధులు కేటాయించినా రంగధాముని చెరువు
## అభివృద్ధిలో జాప్యం ఎందుకు





కూకట్ పల్లి మేజర్ న్యూస్, అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వెంటనే పనులు పూర్తి చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా కాముని చెరువు సుందరీకరణ పనులను స్వయంగా పరిశీలించి అవసరమైతే హౌసింగ్ బోర్డ్ స్థలాన్ని సేకరించి అత్యంత సుందరీకరణంగా తీర్చిదిద్దాలని అన్నారు. అదేవిధంగా కబ్జా అవుతున్న స్థలాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బతుకమ్మ కుంటలు కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. అనంతరం రంగదాముని (ఐడియల్) చెరువు వద్ద ఆ ప్రాంతాన్ని అంతటినీ పరిశీలించి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 19 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి సుందరీకరణ పనులు

మిగతా 2లో

### సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం
## చిత్తశుద్ధితో పనిచేస్తుంది
### పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన , అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని , నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2లో

## పేదలకు విద్యా-వైద్యం అందేలా చిత్తశుద్ధితో పనిచేయాలి
### -రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః పేదలకు విద్య,వైద్యం కచ్చితంగా అందేలా రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం చింతల్ బస్తీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,యునాని ఆసుపత్రులను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్తోపాటు మెడికల్ స్టోర్లో మందుల నిల్వ క్యాడర్,సంఖ్య,డాక్టర్ల పనితీరుపై పబ్లిక్ హెల్త్ నర్స్ శకుంతలను అడిగితెలుసుకున్నారు. వర్షాకాలం మొదలైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఆ ఇంటి యాజమానితో వారితో మాట్లాడిం చాలని ఏ.ఎన్.ఎం.లను సూచి ంచగా,వారు సత్వరమే స్పందించి ఇంటి యాజమానితో మంత్రి మాట్లాడించారు. ఈ సందర్భంగా ఆయన వారితో నేరుగా మాట్లాడి అన్ని వివరాలను అడిగితె లుసుకున్నారు. జిల్లాలో ప్రతి వారం పాఠశాలలు, ఆసుపత్రులు,హాస్టల్స్ను జిల్లా కలెక్టర్, బల్దియా కమీషనర్,

మిగతా 2లో



# డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలి

**మొదటి పేజీ తరువాయి :**ముఖ్యంగా పిల్లలు దోమల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కవాడిగూడ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు విద్యార్థులకు కమిషనర్ వివరించారు. అనంతరం కమిషనర్ ఇందిరా పార్కు ను సందర్శించారు. అక్కడ వాకర్స్ తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాకర్స్ సమస్యలను పరిష్కరించాలని యు.బి.డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ సందర్శకుల వసతుల కోసం కొన్ని సూచనలు చేశారు. ఓపెన్ జిన్ వద్ద గుల్మొహార్ ట్రీ తొలగించాలన్నారు. గ్రీన్ వేస్ట్ రోజు వారీగా తొలగించాలని, పార్కు లోని అన్ని ఫౌంటెన్ లను రన్ చేయాలన్నారు. కుక్కలను పార్కు లోనికి రానివ్వొద్దన్నారు. ఐరన్ స్క్రాప్ ను వెంటనే తొలగించాలని, బట్టర్ ఫ్లై పార్కును అభివృద్ధి చేసి పబ్లిక్ కోసం సిద్ధం చేయాలన్నారు. పార్కు లో పలు ప్రాంతాల్లో వాటర్ లీకేజీ అవుతున్న దృష్ట్యా వాటిని ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో మరమ్మత్తులు చేసి లీకేజీ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పార్కు మొత్తం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులు తీసుకురాకుండా నిరోధించాలన్నారు .పని చేయని ఫౌంటెన్ తొలగించాలని, యోగా షెడ్ వద్ద ఉన్న ప్లాస్టిక్ ఇతర చెత్తను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట జోనల్ కమీషనర్ రవి కిరణ్, డిప్యూటీ కమీషనర్ రామానుజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిధులు కేటాయించినా రంగధాముని చెరువు అభివృద్ధిలో జాప్యం ఎందుకు

**మొదటి పేజీ తరువాయి :**

చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగానే ఇప్పటికే అత్యంత సుందరంగా కొంత ప్రాంతాన్ని తీర్చిదిద్దామని దాన్ని కూడా కనీసం పట్టించుకున్న పాపాన పోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఎన్నిసార్లు చెప్పినా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. . అనంతరం వివేక్ నగర్ లోని కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన అసోసియేషన్ సభ్యులు, అధికారుల సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యుల అందించిన వినతి పత్రాలు స్వీకరించి వారి సమస్యలను సంబంధిత అధికారులకు అందించారు... శక్తి నగర్, హబీబ్ నగర్, రోడ్ నెంబర్ వన్ వద్ద త్వరలోనే డ్రైనేజ్ సమస్య పూర్తి చేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు... సేవాలాల్ నగర్ లోని సిసి రోడ్డు పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు...ఈ నేపద్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బాలాజీ నగర్ లో నూతన ధోభీ ఘాట్ కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు..అలాగే వీధిలైట్లు ఒక నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు... అసోసియేషన్ సభ్యులు ఇచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని నిధులు కొరత ఉంటే తనకు తెలపాలని ఆదేశాలు ఇచ్చారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాలు బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ ,అన్ని విభాగాల అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు...

# విద్యార్థులు చదువుతో పాటు, ఆట పాటల్లోను ఉన్నత స్థానాలను అధిరోహించాలి

## - మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో బీ చదువుతో పాటు, ఆట పాటల్లో రాణించాలని, ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. నల్లగుట్ట ప్రభుత్వ బాలికల పాఠశాలలో పూర్వ విద్యార్థి స్వర్ణలత జ్ఞాపకార్థం రూ 26లక్షలతో నిర్మించిన తరగతి గదులను ముఖ్య అతిథిగా హాజరైన తలసాని శ్రీనివాస్ యాదవ్, దాత నందకుమార్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ బడుల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. తమ లాగా నేటి తరం పిల్లలు కష్టపడవద్దని తాను చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలని స్వర్ణలత సంకల్పించడం, ఆమె సంకల్పాన్ని భర్త నందకుమార్ నెరవేర్చడం ఆదర్శనీయమని కొనియాడారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న తలసాని వాటిని 15రోజుల్లోనే పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ప్రధానంగా వాచ్ మెన్ లేకపోవడం వలన పాఠశాల ముగిసిన తర్వాత పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు పాఠశాల ఆవరణలో మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలపగా వెంటనే స్పందించిన తలసాని పెట్రోలింగ్ ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలని రాంగోపాల్ పేట్ ఇన్ స్పెక్టర్ నర్సింగ్ రావును ఆదేశించారు. సమాజంలో విద్యతోనే గౌరవం, గుర్తింపు లభిస్తాయని అన్నారు. తమ పిల్లలను ప్రయోజకులను చేయాలనే తల్లిదండ్రులు అనేక కష్టాలకు ఓర్చి తమ పిల్లలను పాఠశాలకు పంపిస్తున్నారని, మంచిగా చదువుకొని వారికి మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు, సౌకర్యాలు ఉండవని ఆలోచనతో చాలామంది తమ పిల్లలను లక్షలాది రూపాయల ఫీజులు చెల్లిస్తూ ప్రయివేటు పాఠశాలలకు పంపించేవారని, కానీ తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ నాయకత్వంలో



ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఈ పాఠశాల లోని విద్యార్థులు క్రీడలలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటారని పాఠశాల సిబ్బంది ద్వారా తెలుసుకుని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు స్వరూప, కృష్ణమూర్తి, దాత నందకుమార్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, ఆకుల హరికృష్ణ, శ్రీహరి, సతీష్, కోటేశ్వర్ గౌడ్, గోపిశెట్టి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

హయత్ నగర్, మేజర్ న్యూస్ః కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చిన్నగోని రవీందర్గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు అందజేశారు. కాగా, హయత్ నగర్ ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్రాబ్లెమ్ ఉందని తెలుసుకున్న రవీందర్గౌడ్ వెంటనే స్పందిస్తూ బోరు మరమ్మతులు చేసేంత వరకు ప్రతిరోజు వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని అందజేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు విద్యా-వైద్యం అందేలా చిత్తశుద్ధితో పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి :**జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి తాను ఆకస్మికంగా తనిఖీలు చేస్తామని,సానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. పేదలకు నాణ్య మైన విద్య,వైద్యంను ఉచితంగా అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్. సూపర్‌వైజర్ శకుంతల, కార్పొరేటర్ విజయారెడ్డి, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

**మొదటి పేజీ తరువాయి :**

హెచ్ఎండిఏ ఏఈ క్రాంతికిరణ్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, హాల్ కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ పరశురామ్, జనరల్ సెక్రటరీ సిద్దయ్య, శంకర్, నరేంద్ర, కిషోర్ సుబ్బారెడ్డి, లింగారెడ్డి, మల్లేష్ యాదవ్, పవన్, శశాంక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. : సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీలో హెచ్ఎండిఏ నిధుల ద్వారా రూ. 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.

### ఓబెన్ ఎలక్ట్రిక్‌కు రూ.100 కోట్ల పెట్టుబడి ఆదాయం విస్తరణకు వేగం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్ల తయారీలో పేరొందిన ఓబెన్ ఎలక్ట్రిక్ సిరీస్ 'ఎ' నిధుల సేకరణ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. తాజా రౌండ్‌లో మొత్తం రూ.100 కోట్లు సమీకరించినట్టు సంస్థ వెల్లడించింది.జనవరిలో ప్రారంభమైన ఈ రౌండ్‌లో మొదటగా రూ.50 కోట్లు, తాజాగా మేలో పొడిగించిన దశలో మరో రూ.50 కోట్లు సమకూరినట్లు తెలిపింది. ఈ పెట్టుబడుల్లో హీలియోస్ హోల్డింగ్స్, శారద ఫ్యామిలీ ఆఫీస్, కే ఫ్యామిలీ వంటి ప్రముఖ సంస్థలు, వ్యక్తిగత పెట్టుబడిదారులు భాగస్వాములయ్యారు.సేకరించిన నిధులను దేశవ్యాప్తంగా కార్యకలాపాలు విస్తరించేందుకు, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు, డీలర్‌షిప్ శృంఖల విస్తరణకు, అలాగే కొత్త ఎలక్ట్రిక్ మోడళ్ల అభివృద్ధికి వినియోగించనున్నట్లు సంస్థ ప్రకటించింది.2026 ఆర్థిక సంవత్సరం నాటికి 50కి పైగా నగరాల్లో 150కు పైగా షోరూమ్‌లు ఏర్పాటు చేయాలన్నదే లక్ష్యంగా ఉన్నట్లు తెలిపింది. ఇప్పటికే పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా వంటి కీలక రాష్ట్రాల్లో తన మార్కెట్‌ను విస్తరించినట్లు వెల్లడించింది.

# అన్ని రంగాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తాం



గాజులరామారం మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంతోపాటు అన్ని రంగాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరిచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 125 గాజుల రామారం డివిజన్ ఒక్షిత హిల్ వ్యూ కాలనీ నందు 60లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే పరమావధిగా అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, శివారు ప్రాంతాలలో రోజురోజుకు వెలుస్తున్న కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం ఒక్షిత హిల్ వ్యూ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, ఒక్షిత హిల్ వ్యూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు సి.నాగరాజు, అడ్వైజర్ ఎం. సురేంద్ర, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, చందు సుంకరి, బోయిని మహేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సమ్మయ్య యాదవ్, రాములు గౌడ్, కరుణాకర్ రాజు, శివా నాయక్, జునైద్, ప్రసాద్, గౌస్, వాహీద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డిని కలిసిన గుంటి జంగయ్యనగర్ కాలనీ వాసులు



వన స్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్య కాలనీ వాసులు శుక్రవారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. గత కొన్ని నెలలుగా శ్రీశ్రీశ్రీ విజయ దుర్గాంబిక దేవాలయం ముందు డ్రైనేజీ పొంగిపొర్లుతుందని, దాని వల్ల దేవాలయంకు వచ్చే భక్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సంబందిత వాటర్‌వర్క్స్ అధికారి ఏఈ శ్రీనివాస్‌ను పిలిపించి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని సూచించారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ అవసరం అయిన పక్షంలో అక్కడ ఉన్న డ్రైన్స్ స్థానంలో నూతన పెద్ద డ్రైన్ లైన్స్ వేయిస్తానని హామీ ఇచ్చారు. దానికి సంబందించిన ప్రతిపాదనలు సిద్దం చేయాలని, దానికి కావాల్సిన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు అశోక్, అధ్యక్షులు యంజాల సుధాకర్, జనరల్ సెక్రటరీ రమావత్ రవినాయక్, వైస్ ప్రసిడెంట్ ముక్కపల్లి బాలకృష్ణ, సలహాదారులు గోపినాయక్, హనుమంతు, శోభమ్మ, యాదమ్మ, జాయింట్ సెక్రటరీ కత్తుల యాదగిరి, మదన్, దేవేందర్, సొంటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ కార్యదర్శిగా కాంతి వెస్లీ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి గృహకల్పలోని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ నూతన కార్యదర్శిగా కాంతి వెస్లీ (ఐఏఎస్–2016) గత కొన్ని రోజుల క్రితం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవి బాధ్యతలను ఇంతకుముందు ఫుల్ అడిషనల్ ఛార్జీగా బాధ్యతలు స్వీకరించిన కె.నిఖిలనుంచి నూతన కార్యదర్శి కాంతి వెస్లీ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమీషన్ కార్యాలంలోగల వివిధ విభాగాల అధికార,సిబ్బంది ప్రత్యేకంగా కార్యదర్శి కాంతి వెస్లీని మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు.

# కొంపల్లిలో కళ్యాణ్ జ్యువెలర్స్‌ను ప్రారంభించిన నటుడు అక్కినేని నాగార్జున, నటి శ్రీలీల

**-ప్రపంచ శ్రేణి వాతావరణంలో విలాసవంతమైన షాపింగ్ అనుభవం -ఈ ప్రాంతం కస్టమర్లకు కళ్యాణ్ జ్యువెల్లర్స్ మెగా-లాంచ్ ఆఫర్స్**



కొంపల్లి, మేజర్ న్యూస్ః భారతదేశంలోని అతిపెద్ద అత్యంత విశ్వసనీయ ఆభరణాల బ్రాండ్‌లలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్ ను శుక్రవారం కొంపల్లి సమీపంలోని సుచిత్ర సర్కిల్ వద్ద సురభిరామ కాంప్లెక్స్‌లో తమ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. బ్రాండ్ అంబాసిడర్, సినీనటుడు అక్కినేని నాగార్జున, నటి శ్రీలీల ఈ షోరూమ్‌ను ప్రారంభించారు. కళ్యాణ్ జ్యువెలర్స్ యొక్క వివిధ కలెక్షన్ల నుండి విస్తృత శ్రేణి డిజైన్‌లను ఈ షోరూమ్ ప్రదర్శిస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం చుట్టుపక్కల ప్రాంతాలలోని ఆభరణాల ప్రేమికులను అశేషంగా ఆకర్షించింది. అభిమానులు నటీనటులను చూడటానికి పెద్ద సంఖ్యలో విచ్చేశారు. ఈ కార్యక్రమం పట్ల వారు చూపిన ఆసక్తి, నిరీక్షణను ఇది ప్రతిబింబించింది. కళ్యాణ్ జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, “కళ్యాణ్ జ్యువెలర్స్ తో నాకున్న దీర్ఘకాల అనుబంధం పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. ‘నమ్మకమే జీవితం’ అనే కంపెనీ సిద్ధాంతం పట్ల వారి నిబద్ధత పరిశ్రమలో వారిని ప్రత్యేకంగా నిలబెట్టింది. సేవా నైపుణ్యం కస్టమర్ కేంద్రీకృతం పట్ల కంపెనీ యొక్క అచంచలమైన అంకితభావం కళ్యాణ్ జ్యువెలర్స్‌ను దాని సహచర సంస్థల నడుమ భిన్నంగా నిలిపింది. ఈ రోజు మీ అందరినీ కలిసే అవకాశం లభించినందుకు చాలా సంతోషంగా ఉన్నాను, బ్రాండ్ తమ తదుపరి ఉత్తేజకరమైన వృద్ధి దశను ప్రారంభిస్తోన్న వేళ మీ నిరంతర మద్దతు కోసం ఎదురు చూస్తున్నాను” అని అన్నారు నాగార్జున. హాజరైన జన సందోహాన్ని ఉద్దేశించి నటి శ్రీలీల మాట్లాడుతూ, “ఈ కొత్త కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొనటం పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. విశ్వసనీయత, నిజాయితీ, కస్టమర్ల పట్ల అంకితభావానికి పేరుగాంచిన బ్రాండ్ కు సంబంధించి ఇంతటి చిరస్మరణీయమైన సందర్భం కోసం ఇక్కడకు రావడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. కళ్యాణ్ జ్యువెలర్స్ తమ అద్భుతమైన ఆభరణాల కలెక్షన్ తో స్థానిక ఆభరణాల ప్రియుల హృదయాలను గెలుచుకుంటుందనడంలో నాకు




ఎటువంటి సందేహం లేదు” అని అన్నారు. కొత్త షోరూమ్ ప్రారంభం గురించి కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ, “ఒక కంపెనీగా, మేము గణనీయమైన మైలురాళ్లను చేరుకున్నాము. కస్టమర్ షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి అవసరమైన సమగ్ర వ్యవస్థను నిర్మించడంలో గణనీయమైన పురోగతి సాధించాము. గత కొద్ది సంవత్సరాలుగా, మేము ఈ ప్రాంతంలో మా కార్యకలాపాలను వ్యూహాత్మకంగా విస్తరించాము. కొంపల్లిలోని ఈ కొత్త షోరూమ్ మా మార్కెట్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందని, అదే సమయంలో మా విలువైన కస్టమర్లకు ఎక్కువ సౌలభ్యం , అవకాశాలను అందిస్తుందని మేము విశ్వసిస్తున్నాము” అని అన్నారు. ఈ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, కళ్యాణ్ జ్యువెలర్స్ విభిన్నమైన రీతిలో ఉత్తేజకరమైన ఆఫర్లను ప్రకటించింది, దీని ద్వారా ఆభరణాల ప్రేమికులు తమ ఆభరణాల కొనుగోళ్లపై గణనీయమైన పొదుపును పొందే అవకాశం లభిస్తుంది. వినియోగదారులు అన్ని ఉత్పత్తుల మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 50 శాతం తగ్గింపును పొందగలరు. దీనితో పాటు, కళ్యాణ్ స్పెషల్ గోల్డ్ బోర్డ్ రేటు – మార్కెట్లో అత్యల్పమైనది, కంపెనీకి చెందిన అన్ని షోరూమ్‌లలో ప్రామాణికమైనది – కూడా వర్తిస్తుంది. ఈ షోరూమ్‌లో కళ్యాణ్ యొక్క ప్రసిద్ధ హోమ్ బ్రాండ్‌లు లభిస్తాయి, వాటిలో ముహూరత్ (వెడ్డింగ్ జ్యువెలరీ లైన్), ముద్ర (హ్యాండ్‌క్రాఫ్టెడ్ యాంటిక్ జ్యువెలరీ), నిమా (టెంపుల్ జ్యువెలరీ), గ్లో (డ్యాన్సింగ్ వజ్రాలు), జియా (సాలిటైర్ తరహా వజ్రాల ఆభరణాలు), అనోఖి (అన్‌కట్ వజ్రాలు), అపూర్వ (ప్రత్యేక సందర్భాలలో వజ్రాలు), అంతర (వివాహ వజ్రాలు), హేరా (డైలీ వేర్ వజ్రాలు), రంగ్ (విలువైన స్టోన్స్ జ్యువెలరీ) మరియు ఇటీవల ప్రారంభించబడిన లీల (రంగు రాళ్ళు మరియు వజ్రాల ఆభరణాలు) ఉన్నాయి. బ్రాండ్, దాని కలెక్షన్ లు, ఆఫర్‌ల గురించి మరింత సమాచారం కోసం, కళ్యాణ్ జ్యువెల్లర్స్.నెట్ ని సందర్శించండి.

# వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కార్యాలయంలో శుక్రవారం వికసిత్ భారత్ 2047 కార్యక్రమ కార్యాచరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సామ రంగారెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, ఎల్బీనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, బిజెపి డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు, డివిజన్ ప్రబారి నందికొండ గీతారెడ్డి, వికిసత్ సంకల్ప సభ డివిజన్ ప్రబారి రుద్రాల శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాలు ప్రధాని నరేంద్రమోదీ పాలన, వికసిత్ భారత్ అమృత కాలం పేదల సంక్షేమ మార్గంలో సేవా సుపరిపాలనలో జరిగిన అభివృద్ధి దౌత్య రంగాలలో సాధించిన ఘన విజయాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని, ప్రధాని మోదీ 11 సంవత్సరాల సుపరిపాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆదివారం 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఇంపిరియల్ గార్డెన్స్ సికిందరాబాద్ లో నిర్వహించనున్న సంకల్ప సభ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని సంక్షేమ సంఘం ప్రతినిధులు, సీనియర్‌నాయకులు, కార్యకర్తలంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం డివిజన్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని సభ్యులకు నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వార్షికోత్సవ వేడుక

- పాల్గొన్న అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కె. జగన్నాథ
- శాలువతో సత్కరించి మెమొంటో అందేసిన నిర్వాహకులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలుగు సంస్కృతి సంప్రదాయాలను విశ్వ వ్యాప్తం చేయాల్సిన ఎంతైనా ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం అన్నారు. తెలుగు తేజంతో విశ్వశాంతిని కాంక్షిస్తు భారత సంస్కృతి, సంప్రదాయాలను విశ్వ వ్యాప్తం చేస్తు శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి 40వ వార్షిక వసంతోత్సవాలను పురస్కరించుకొని అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవాలు రెండు రోజుల పాటు నగరంలోని రవీంధ్రభారతి ప్రధాన వేదికపై తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణాచార్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుక కార్యక్రమంలో పలువురు ప్రముఖులు ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిధిగా పాల్గొన్న కౌలె జగన్నాదంను నిర్వాహకులు శాలువాతో సత్కరించి మమొంటో ప్రధానం చేశారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

- కోట్ల రూపాయలతో కాముని చెరువు సుందరీకరణ
- పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించండి
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్ కాముని చెరువు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్, హెచ్‌ఎండిఎ, ఇంజినీరింగ్, ఇరిగేషన్, వాటర్‌వర్క్స్, సంబంధిత అధికారులు పాల్గొని జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం మాట్లాడుతూ రానున్న వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని పనుల్లో నాణ్యత ప్రమానాలు పాటిస్తూ పనులు వేగవంతం చేయాలని హెచ్‌ఎండిఎ అధికారులను ఆదేశించారు. అదేవిదంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారంతో డివిజన్ పరిధిలోని అన్ని బస్తీ, కాలనీలలో ఆధునాతన వసతులతో అభివృద్ధి పనులను చేసుకున్నామని అన్నారు. కాముని చెరువుని ఇంత అద్భుతంగా సుందరీకరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, కో–ఆర్డినేటర్ వీరారెడ్డి, అబ్దుల్ హమీద్, సయ్యద్ రియాజ్, షేక్‌సలీం, షేక్ రఫీక్, జ్ఞానేశ్వర్, మల్లేష్, రాము యాదవ్, మోయిజ్, బొల్లు శ్రీను, బీఆర్ఎస్ నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తారనగర్‌లో ఆకాష్ ఎడ్యుకేషన్ సెంటర్ సీఎంఎస్ కాలేజ్
# ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని తారనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆకాష్ ఎడ్యుకేషన్ సెంటర్ సీఎంఎస్ కాలేజ్ నూతన బ్రాంచ్ ను శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తార నగర్ లో ఆకాష్ ఎడ్యుకేషన్ సెంటర్ సిఎంఎస్ కాలేజ్ నూతన బ్రాంచ్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకం ˘మైన విషయం , ఇక్కడి పరిసర ప్రాంత విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుం దని అన్నారు. ఆకాష్ సిఎంఎస్ విద్యాసంస్థలు అగ్రగామిగా ఉన్నాయి అని విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి దోహదపడుతుంది అని , మెడికల్ (నీట్) ,ఇంజనీరింగ్ (జేఈఈ ) ప్రవేశ పరీక్షల కోసం పోటీ పడే విద్యార్థులకు ఇక్కడ విద్య బోధన ఎంతగానో ఉపయోగపడు తుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. విద్యార్థులు జీవితంలో గొప్ప గొప్ప లక్ష్యాలు పెట్టుకొని వాటిని సాధించే క్రమంలో నడవాలని పట్టుదల, మంచి క్రమశిక్షణ, కఠోర శ్రమ తో పట్టుదలతో అనుకున్న లక్ష్యం చేరుకునేవరకు విశ్రమించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ దక్షిణ ఆపరేషన్ హెడ్ నిశాంత్ శ్రీవత్సవ, చీఫ్ అకడమిక్ బిజినెస్ హెడ్ అమిత్ కుమార్ ఉరిటి , సిఎంఎస్ కాలేజ్ చైర్మన్ చంద్రశేఖర్ నాయకులు మార బోయిన రాజు యాదవ్ , నాగరాజు, మల్లేష్ యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, శశాంక్, పవన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు బోనాల నిర్వహణ నిధులు మంజూరు చేయాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆషాడమాసం బోనాల పండుగ పురస్కరించుకుని మల్కాజిగిరి నియోజకవర్గంలోని వివిధ ఆలయాలకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయ న, తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను తెలంగాణ రాష్ట్ర సచివాలయం (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవ న్) లో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మల్కాజిగిరి నియోజకవర్గంలో ని బోనాల పండుగ నిర్వహణకు నిధులు ఇవ్వాలని పెద్ద ఎత్తు న వివిధ దేవాలయాల కమిటీలు తనకు వినతిపత్రం అందజేశా రని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పాత, కొత్త దేవాలయాలకు కూడా నిధులు మంజూరు చేయాలని కోరారు. మల్కా జిగిరి నియోజకవర్గంలోని పురాతన పెద్ద దేవాలయాలకు భక్తు లు ఎక్కువ సంఖ్యలో హాజరవుతుంటారని, పలు దేవాలయా ల్లో రంగం, పోతురాజుల వీరంగం, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని, ఇంత ఘనంగా బోనాలు ఉత్సవాలు నిర్వహించే దేవాలయాలకు అధిక ప్రాధాన్యతని చ్చి అధిక మొత్తంలో నిధులు ఇవ్వాలని విధంగా ఎమ్మెల్యే, మంత్రిని కోరారు. దీనికి మంత్రి కొండా



సురేఖ సానుకూలంగా స్పందించినందుకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశు రాంరెడ్డి, మేకల రాముయాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

# చెల్లించే పన్నులతోనే కాలనీల అభివృద్ధి: కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని జానకి ఎంక్లేవ్ పార్క్ అభివృద్ధి మరియు పునర్నిర్మాణ పనులను శుక్రవారం జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి కాలనీ వాసులతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు కడుతున్న పన్నులతో ప్రభుత్వం కాలనీ అభివృద్ధి పనులకు నిధులను విడుదల చేస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు. కాలనీలో పార్క్ అభివృద్ధికి అవసరమయ్యే 11 లక్షల నిధులను మంజూరు చేయించి త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారి(యు బి డి మేనేజర్), బి. జీవన్ కాలనీ అధ్యక్షులు, కె. వెంకటయ్య, జి. మల్లిఖార్జున్ ఉపాధ్యక్షులు, ఎస్. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి, జూలూరి శ్రీనివాస్, కోశాధికారి తో పాటు కాలనీ సభ్యులు ఎం. లక్ష్మా రెడ్డి, జే. ఈశ్వరయ్య, మురలీధర్, సురేంద్రకుమార్, దామోదర్ రెడ్డి నాయకులు పలుసం శ్రీధర్ గౌడ, కందికంటి శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, రోహిత్, వెంకట్ రెడ్డి, నరేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా జింఖానా గ్రౌండ్స్‌లో స్కేటింగ్‌తో యోగాసనాలు

హైదరాబాద్, మేజర్ న్యూస్: కాలానికి ఒక సృజనాత్మక విధానం – శరీర సమతుల్యత, వ్యాయామం, మనస్సు మరియు శరీర సమన్వయం, జీవనశైలి మరియు ఫిట్‌నెస్ యొక్క శాశ్వత భారతీయ కళ – యోగా – సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్ స్కేటింగ్ రింక్‌లో అర్జున అవార్డు గ్రహీత అనుప్ కుమార్ యమ శిక్షణ పొందిన హైదరాబాద్ యువ స్కేటర్లతో స్కేట్స్‌నుప్రారంభించారు. ఈ కార్యక్రమమం తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ VC & MD శ్రీమతి సోని బాలా దేవి కలిసి ఎన్ సుధాకర్ రావు DYSO హైదరాబాద్, నిర్వహించారు .యోగా మరియు స్పోర్ట్ స్కేటింగ్ యొక్క చక్కటి సమ్మేళనం పైన పేర్కొన్న రెండు కళల యొక్క సహజ లక్షణాలతో రూపుదిద్దుకుంటుంది, ఇక్కడ శరీర సమతుల్యత, మనస్సు మరియు శరీర సమన్వయం, ఫిట్‌నెస్ మరియు వశ్యత వెదజల్లుతాయి, శరీరంలోని ప్రతి భాగాన్ని పూర్తిగా



ఉపయోగించు కుంటాయి. ఆధునిక స్కేటింగ్ కళతో కలిసిన యోగా కళ నేడు అత్యున్నత స్థాయిలో కళల సహకారాన్ని ప్రదర్శిస్తుంది.

## ఎల్‌బీ స్టేడియంలో 'యోగ'లో పాల్గొన్న కార్పొరేటర్ శ్రవణ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్ బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్ర మంలో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ...నిత్యం ఉరుకు లు పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ ప్రతి రోజు యోగా చేయడానికి కొంత సమయమై నా కేటాయించుకోవాలన్నారు. తద్వారా టెన్షన్ తగ్గుతుందని, ఆరోగ్యంగా ఉంటార న్నారు. దాదాపు 50 వేల మందితో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొనడం మరింత ఉత్సాహాన్ని, కొత్త అనుభూతిని కలిగించింద ని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవి, శ్రీనివాస్, నందు యాదవ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంతో ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి





హయత్ నగర్, మేజర్ న్యూస్ః రోడ్డు ప్రమాదంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... యాదాద్రి భువనగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న మాన్ సింగ్ గురువారం రాత్రి విధులు ముగించుకుని తొర్రూరులోని తన నివాసానికి వస్తున్నాడు. ఈ క్రమంలో పెద్ద అంబర్పేట్ వద్ద ముందు వెళ్తున్న టిప్పర్ లారీ ఎలాంటి సూచనలు లేకుండా నిర్లక్ష్యంతో ఎయిర్ లాక్ అయ్యిందనే కారణంగా బ్రేక్ వేయడంతో లారీ వెనుక మాన్ సింగ్ వాహనం తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న హయత్ నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు వారు తెలిపారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా యోగాసనాలు చేసిన బి.జె.పి. గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధిక



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్.బి. స్టేడియంలో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం బి.జె.పి. గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధిక,నగర బి.జె.పి.మహిళా సీనియర్ నాయకురాళ్లు అమృత,జ్యోతి,లక్ష్మి, అరుణజ్యోతి,సునీతలు విచ్చేసి, ప్రత్యేకంగా యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా వారు సంపూర్ణ ఆరోగ్యానికి యోగాసనాలు ఎంతో దోహదం చేస్తాయని,యోగాసనాలతోనే, ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చన్నారు. యోగాకు అంతర్జాతీయ స్థాయిలో పేరు,ప్రతిష్టలు తీసుకువచ్చిన ఘనత కేవలం భారత ప్రధాని నరేంద్రమోడికే దక్కుతుందన్నారు.

## సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : డిల్లీ లో జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ విజయ రహాత్కర్ ని సత్కరించిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి , మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి

### బి.బి.ఏ.-బి.కాం. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన

# పయనీర్ డిగ్రీ కాలేజీ విద్యార్థిని-విద్యార్థులు



















సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః అబిడ్స్ చౌరస్తా రామకృష్ణ థియేటర్ ప్రక్కనగల ప్రముఖ విద్యా సంస్థ అయిన "పయనీర్ డిగ్రీ కాలేజీ" ( ఇంగ్లీషు మీడియం)కి చెందిన విద్యార్థిని,విద్యార్థులు ప్రత్యేకంగా బి.బి.ఏ.,బి.కాం. గ్రూప్ డిగ్రీ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి తమ సత్తాను చాటిచెప్పారు. ఈ కళాశాల విద్యార్థిని,విద్యార్థులు పరీక్షలో ఏకంగా 98శాతం ఉత్తమ ఫలితాలను సాధించి సరికొత్త ప్రభంజనాన్ని సృష్టించారు. ఈసారి జరిగిన పరీక్షలో బి.బి.ఏ. గ్రూప్‌లో ఏకంగా 98శాతం ఫలితాలను,బి.కాం గ్రూప్‌లో 85శాతం మేరకు విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి తమ సత్తాను చాటారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు బి.బి.ఏ.,బి.కాం గ్రూప్‌ల్లో ఉత్తమ ఫలితాలను సాధించడంపట్ల కళాశాల కరస్పాండెంట్ కమ్ సెక్రెటరి జరీనా ఫాతిమా, డైరెక్టర్ జహీరా ఫాతిమా, కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ వజాహత్ ఉల్లాఖాన్‌లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించడం తమకు ఎంతో గర్వంగా ఉందని,త్వరలో వచ్చే బి.సి.ఏ. గ్రూప్ ఫలితాల్లోకూడ తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తారని వారు ధీమాను వ్యక్తంచేశారు. ఈసారి జరిగిన పరీక్షలో బి.బి.ఏ. గ్రూప్‌లో తమ కళాశాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు అయిన సైయిదా అమ్‌రీన్,మహ్మద్ అబ్దుల్ కరీం,ఆయేషా అలీ,,హైదర్ హుస్సేన్,ప్రశాంత్ రెడ్డి, మహ్మద్ ఇర్ఫాన్‌లు కళాశాల టాపర్‌గా నిలిచారని,అదేవిధంగా బి.కాం.గ్రూప్‌లో జి. శిరీషా,సయ్యద్ అష్రఫ్,సయ్యద్ యూనస్, షాజీయా ఉన్నీసా,జి. సాయివర్ధన్,మన్‌జూర్ ఉల్ హసన్,సయ్యద్ అబ్బాస్ హుస్సేన్,సయ్యద్ అంజద్‌అలీలు కళాశాల టాపర్‌గా నిలిచినట్లు వారు తెలిపారు. గత ఏడాది జరిగిన పరీక్షలో తమ కళాశాల విద్యార్థులు ఏకంగా 98శాతం మేరకు ఉత్తీర్ణులయ్యారని వారు తెలిపారు. పయనీర్ డిగ్రీ కాలేజీని స్వర్గీయ మీర్ హసన్ అలీగారు ఈ కళాశాలను 1994 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని,తమ కళాశాలలో చదివిన విద్యార్థిని,విద్యార్థులు నాటినుంచి నేటివరకు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని వారు గుర్తు చేశారు. తమ కళాశాలలో చదివిన విద్యార్థుల కెరియర్ ఎంతో బలపడిందని,వారు సొంతంగా వ్యాపారాలుకూడా నిర్వహిస్తున్నారన్నారు. గత చాలా ఏళ్లుగా దేశ,విదేశాల్లో ఉన్నత స్థాయి హోదాల్లో మల్టీ నేషనల్ కంపెనీల్లో విధులు నిర్వహిస్తున్నందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ కళాశాలలో డిగ్రీలోని బి.బి.ఏ.,బి.కామ్ గ్రూప్‌లలో అడ్మిషన్లు ప్రారంభం అయ్యావని,తమ కళాశాలలో ప్రవేశించేందుకు, విద్యార్థిని, విద్యార్థుల నుంచి మంచి స్పందన వస్తుందని,తమ కళాశాలలో చేరే విద్యార్థిని,విద్యార్థులు తప్పని సరిగ్గా ఇంటర్మీడియేట్‌లో 90 శాతం మేరకు మార్కులు సాధించిన వారికే ప్రవేశం కల్పిస్తున్నామని,ఫీజులో 10శాతం డిస్కౌంట్‌కూడ ఇస్తున్నట్లు వారు తెలిపారు. తమ కళాశాలలో చదివిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేకంగా జాబ్ ప్లేస్‌మెంట్,ఇంటర్‌షిప్,మెడికల్ సెమినార్,పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తరగతులు,డిజిటల్ మార్కెటింగ్ సెమినార్స్,స్పోర్ట్స్,ఎక్స్‌కర్షన్,ఇండస్ట్రీయల్ ట్రిప్‌వంటి కార్యక్రమాలు తమ కళాశాల ప్రత్యేకతలని,తమ కళాశాల యాజమాన్యం అమలు చేస్తున్న ప్రత్యేకత కార్యక్రమాలుసైతం విద్యార్థిని,విద్యార్థులకు ఎంతో ఆకర్షిస్తున్నందునే,తమ కళాశాలో చేరేందుకు విద్యార్థిని,విద్యార్థులు ఎంతో ముందుకు వస్తున్నారని,అందరి సహకారంతో తమ కళాశాల నాటినుంచి నేటివరకు పరీక్ష ఫలితాల్లో తమ సత్తాను చాటిచెబుతుండడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు.

# వనస్థలిపురం డివిజన్‌లో పర్యటించిన మధు యాష్కి గౌడ్

▶▶ ప్రశాంత్‌నగర్‌లో కార్పోరేటర్ రాగుల, మార్కెట్ డైరెక్టర్ నేలపాటి రామారావులతో కలిసి సమస్యలు తెలుసుకున్న మాజీ ఎంపి

జిహెచ్‌ఎమ్‌సి అభివృద్ధిని బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది ▶▶ 18 నెలల్లో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి కాలనీలను అభివృద్ధి చేస్తుంది ః మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃటి పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ శుక్రవారం వనస్థలిపురం డివిజన్‌లో పర్యటించారు. డివిజన్‌లోని ప్రశాంత్‌నగర్ కాలనీలో స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు లతో కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి సిసి రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో వారు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం జిహెచ్‌ఎమ్‌సి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజలు చెల్లించిన నిధులన్నింటిని కాళేశ్వరం ప్రాజెక్టుకు తరలించి నగర ప్రజలకు అన్యాయం చేశారన్నారు. కానీ రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో జిహెచ్‌ఎమ్‌సికి నిదులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు కొనసాగిస్తుందన్నారు. ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని అభివృద్ధి చేయడం తమ ఉద్దేశ్యం కాదని, ప్రజలకు ఏది అవసరమో అది చేస్తు ముందుకెళ్లడమే ఒక ప్రజానాయకుడు లక్షణం అన్నారు. అదే తాను చేస్తున్నట్లు యాష్కి పేర్కొన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తు రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు తదితర మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు వివరించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండేలా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ బాలాజీనాద్, సెక్రటరీ కరుణాకర్‌రెడ్డి, వైస్ ప్రసిడెంట్ కృష్ణారెడ్డి, జాయింట్ సెక్రటరీ యువిఎన్ బాబు, అంజయ్య, కార్యావర్గ సభ్యులు, కనకదుర్గ ఆలయ కమిటి చైర్మన్ భుజంగరెడ్డి, సెక్రటరీ పద్మారెడ్డి, యుగందర్‌రెడ్డి, కోశాధికారి వీరేశం, ఆలయ కమిటి సభ్యులు గుర్రం గోపాల్‌రెడ్డి, కర్నాటి కృష్ణమూర్తి, వేణు, శ్రీనివాస్, నర్సయ్య, బసవయ్య,హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్స్ నేలపాటి రామారావు, పాశం అశోక్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ బోనాల పురస్కరించుకొని జోనల్ కమీషనర్‌కు వినతి పత్రాన్ని అందజేసిన లష్కర్ జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: వచ్చే నెల జరగనున్న ఆషాడ బోనాల జాతరను పురస్కరించుకొని సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆయా దేవాలయాల వద్ద అభివృద్ధి పనులకు గాను జీహెచ్‌ఎంసి తరుపున 10 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని కోరుతూ లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ జోనల్ కమీషనర్ రవి కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన అధికారులకు తగు విధంగా ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ యాదవ్, బాబు రావు సునీల్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, అశోక్ చారి, రవీందర్ సాగర్, అజిజ్‌లు పాల్గొన్నారు.




## ప్రవర్తన మార్చుకోకపోతే పార్టీకి తీవ్ర నష్టం

### సీఎన్.రెడ్డిపై ఫైర్ అయిన కాంగ్రెస్ శ్రేణులు



రహ్మత్‌నగర్.మేజర్ న్యూస్.. కారు దిగి హస్తం గూటికి చేరిన కార్పొరేటర్ సీఎన్.రెడ్డి తన ప్రవర్తన మార్చుకోకపోతే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలిగే అవకాషాలు కనిపిస్తున్నాయని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రహ్మత్‌నగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కారు గుర్తుపై కార్పొరేటర్‌గా ఎన్నికైన సీఎన్.రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్తలో మా పార్టీకి ఉన్న సిద్ధాంతాలు పాటిస్తు క్రమశిక్షణతో పాత కొత్త అను తేడా లేకుండా ఆయనతో కలిసి పని చేయడానికి మేమంతా ముందుకు వచ్చాము. అనంతరం గత బీఆర్‌ఎస్ క్యాడర్ తన వద్దకు చేరిన నాటి నుండి ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న నేతలు , కార్యకర్తలను దూరం పెట్టడంతో పాటు సీఎన్.రెడ్డి ఆయన అనుచరులు డివిజన్‌లో ఒక నియంతలా వ్యవరిస్తు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవాన్ని మంట గలుపుతున్నారు. నేను కార్పొరేటర్‌ను ఇతరులు కాకుండా నేను చెప్పినప్పుడు పనులు జరగాలి అంటు అధికారులకు హుకుం జారీ చేయడం, తనకు ఇష్టం లేని డివిజన్ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం తను పిలిచి నప్పుడు రాలేదని సీఎన్.రెడ్డితో కలిసి ఆయన అనుచరులు ఏకంగా ఆయన కార్యాలయంలో బాలరాజు అను జీహెచ్‌ఎంసీ అధికారపై దాడి చేయడం లాంటి ఘటనలు పార్టీకి నష్టం కల్గించే సూచనలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తు త్వరలో పార్టీ పెద్దలను కలిసి ఇక్కడ నెలకొన్న పరిస్థితులను వారి దృష్టి తీసుకవెల్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నేతలు గ్యార నాగరాజు, సువర్ణమ్మ, సాయి సూరజ్, శివ, సాబన్న, యాదయ్య, బెనహర్, ప్రకాష్ , బాబా, మార్టిన్, లలిత, ఇందిర, విజయ తదితరులు పాల్గొన్నారు.

## డా.ముదావత్ కిషన్‌కు 'ఏకాపద్మ స్మారక' పురస్కారం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీకిరణ్ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు లంకా వెంకట సుబ్రహ్మణ్యం-భానుల ఆధ్వర్యంలోత్యాగరాయగానసభలో ఏకాపద్మ స్మారక పురస్కార ప్రదానోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ప్రముఖ హార్ట్ వైద్యనిపుణులు డా.ముదావత్ కిషన్‌ను ఆత్మీయంగా సత్కరించారు.డా.ముదావత్ కిషన్‌కు 'ఏకాపద్మ స్మారక' పురస్కారం ప్రదానం చేసారు. అవంతి డిగ్రీ,పీజీ కళాశాల డైరెక్టర్ డా.దంతుర్తి వెంకట్రావు, నేటినిజం సంపాదకులు బైసాదేవదాసు, ఆచార్య చాణక్య ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్ వి.రుద్రవీణ బాలసుబ్రహ్మణ్యం,సాహితీకిరణం మేనేజర్ పొత్తూరి జయలక్ష్మి, పద్మ ఆప్టికల్స్ ప్రొప్రైటర్ ఏకా నాగరాజురామ మోహన రావు అతిథులుగా హాజరయ్యారు. ఏకా వెంకట ధర్మ సంవర్ధని వందన సమర్పణ చేసారు.

## బోనాల నిధులకు దరఖాస్తులు స్వీకరిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆషాడమాస బోనాల సందర్భంగా స్థానిక ఆలయ కమిటీ సభ్యులు బోనాల ఫండ్ వినతి పత్రాలను కార్పొరేటర్ కంది శైలజకు తన కార్యాలయంలో శుక్రవారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పాలన అద్వితీయం: మేకల మోహన్ యాదవ్

## బీజేపీ 'సంకల్ప సభ'కు భారీగా తరలిరండి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ళ పాలన అద్వితీయమని, మోదీ నాయకత్వంలో అగ్ర దేశాలకు ధీటుగా భారతదేశం అన్ని రంగాల్లో ముందుకు వెళు తుందని బీజేపీ మౌలాలి డివిజన్ సీనియర్ నాయకుడు మేకల మోహన్ యాదవ్ అన్నారు. ఈ నెల 22 వ తేది ఆదివారం ఉదయం 10 గంటల కు సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్ లో నిర్వహించనున్న 'బీజేపీ సంకల్ప సభ'కు ప్రజలు అధిక సంఖ్య లో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చా రు. శుక్రవారం ఆయన, మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్, ఆర్టీసీ కాలనీ, జవహర్ నగర్ కాలనీలలో మ(ప్రతి ఇంటికి వెళ్లి బీజేపీ ఆధ్వర్యంలో రూపొందించిన సంకల్ప సభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేకల మోహన్ యాదవ్ మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోదీ నాయ కత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విజయ వంతంగా 11 సంవత్సరాలు పాలన పూర్త యిన సందర్భంగా, అదే విధంగా మల్కాజి గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఏడాది విజయ వంత పాలనలో మల్కాజిగిరిలో చేసిన, చేయబోతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఈ సంకల్ప సభలో అందరికీ వివరించడం జరు గుతుందన్నారు. ఆదివారం జరగ బోయే బీజేపీ 'సంకల్పసభ'కు ప్రజలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని మేకల మోహన్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమం లో హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, జనరల్ సెక్రెటరీ రాజు, బిజెపి నాయకులు శేఖర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : కాసర్ల నాగరాజు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సభ్యులు కాసర్ల నాగరాజు కోరారు. శుక్రవారం వినాయ క్ నగర్ లోని సిపిఐ కార్యాలయంలో, సీపీఐ మండల కార్య దర్శి టి.యాదయ్యగౌడ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయ న పాల్గొని మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కాసర్ల నాగరాజు మాట్లాడు తూ...ఆగస్టు 19, 20, 21, 22 తేదీలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండల కేంద్రంలో సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ మహాసభలు జరుగుతున్నట్లు ఈ మహాసభలకు తెలంగా ణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొంటారని, పార్టీ నిబంధనల ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు మహా సభలు నిర్వహిస్తారని చెప్పారు. గత మూడు సంవత్సరాల కార్యక్రమాలను సమీక్షించి భవి ష్యత్ పోరాట కార్యాచరణ రూపొందిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బి.యాదగిరి, జె.రాములు, ఎస్. కె అజీజ్, జె.వెంకటరమణ, సయ్యద్ యూస ఫ్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం ఎల్బీ స్టేడియంలో శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు

### - యోగాసనాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం లాల్ బహదూర్ స్టేడియంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ పాఠశాలలో చదువుతున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని యోగాసనాల వల్ల కలిగే ప్రయోజనాలను , యోగ శారీరకంగా, మానసికంగా మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుందనే విషయాన్ని విద్యార్థులు తమ ఆసనాల ద్వారా తెలియజేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వేడుకలకు శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలను ఆహ్వానించినందుకు పాఠశాల వ్యవస్థాపకులు శిరీష భవాని శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ముందుముందు ఇలాంటి వేడుకలకు ఆహ్వానం లభించాలని ఆకాంక్షించారు.

# హయత్‌నగర్‌లో నలుగురు గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

- ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్న ఎస్వోటీ పోలీసులు
- స్మగ్లర్ ఆఫర్‌కు ఆశపడి పెట్టుబడి పెట్టిన రైల్వే ఉద్యోగి అరెస్ట్
- గతంలో 900 కేజీల గంజాయి తరలిస్తూ దొరికిన వికాస్
- ఎల్బీనగర్ క్యాంప్ ఆఫీస్‌లో వివరాలు వెల్లడించిన సీపీ సుధీర్‌బాబు

హయత్నగర్, మేజర్‌న్యూస్: మహారాష్ట్రకు చెందిన గంజాయి స్మగ్లర్లు ఒడిశా నుంచి మహారాష్ట్ర కు వయా హైదరాబాద్ మీదుగా 166 కేజీల గంజాయిని తరలిస్తుండగా హయత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో రాచకొండ ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎల్బీనగర్ పోలీస్‌క్యాంప్‌ఆఫీస్లో రాచకొండ సీపీ సుధీర్ బాబు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన వికాస్ గంజాయి దందా చేస్తున్నాడు. గతంలోనూ ఒడిశా నుంచి మహారాష్ట్రకు వయా హైదరాబాద్ మీదుగా 900 కేజీల గంజాయిని తరలిస్తుండగా.. పోలీసులకు 2022 లో పట్టుబడ్డాడు. జైలు నుంచి విడుదలైన వికాస్ మరోసారి గంజాయి స్మగ్లింగ్ ను మొదలు పెట్టాడు. ఈ దందాలో పెట్టుబడి కోసం వికాస్ ఫ్రెండ్స్ంగనాథ్, రైల్వే ఉద్యోగి సాగర్ గంజన్, అమోల్ నారాయణలను కలుపుకున్నాడు. సాగర్ గంజన్ రూ. 1లక్ష పెట్టుబడి పెట్టాడు. దీనికి లక్ష కు లక్ష ఆదాయం ఇస్తానని వికాస్ హామీ ఇచ్చాడు.ఈ డబ్బుతో వికాస్ అతని స్నేహితులు గురువారం ఒడిశా మల్కన్ గిరికి చేరుకుని అక్కడ రాహుల్ నుంచి 166 కేజీల గంజాయిని తీసుకుని వెహికల్లో మహారాష్ట్రకు బయలు దేరారు. శుక్రవారం హయత్నగర్నగర్ ధనుంజయ్ టిఫిన్ సెంటర్ వద్ద ఆగినప్పుడు ఎస్‌ఓటీ పోలీసులకు సమాచారం రావడంతో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వెహికల్ను చెక్చేయగా.. గంజాయి బయటపడింది. వెంటనే వీరిని అరెస్ట్చేశారు. వాహనం, గంజాయితో పాటు మొత్తం రూ. 65 లక్షలు విలువ చేసే సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.




## ఈ నెల 26 వ తేదీన స్మితా మాధవ్ బృందం సిరికాకొలనుచిన్నది' నృత్య రూపకం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 20: విఖ్యాత సినీ కవి వేటూరి సుందర రామ మూర్తి రచించిన సిరికాకొలనుచిన్నది పాటలను ప్రముఖ నాట్య గురువు స్మిత మాధవ్ నృత్య రూప కల్పన చేసి రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై ఈ నెల 26 వ తేదీన సాయంతం ప్రదర్శించనున్నారు ప్రముఖ సాంస్కృతిక సంస్థ రాగ సప్త స్వరం నిర్వాహణలోభాషా సాంస్కృతిక సౌజన్యం తో జరిగే ఈ ప్రదర్శన గురించి సంస్థ కన్వీనర్ వి ఎస్ రాజ్యలక్ష్మి పత్రికా విలేకరులకు తెలిపారు వేటూరి సుందర రామ మూర్తి ఎన్నో ఏళ్ళక్రితం రాసిన కావ్యం సిరికా కొలను చిన్నది నృత్య రూపకం గా బాల రామాయణం లో సీత గా ఒకప్పుడు నటించిన స్మితా మాధవ్ తన శిష్య బృందం నలభై పైగా కళాకారులు తో తొలి సారిగా ప్రదర్శించటం అరుదైన ప్రయోగం అన్నారు నాటి కార్యక్రమానికి అతిథులుగా మా లక్ష్మి గ్రూపు అధినేత హరీష్ యార్లగడ్డ, విద్యా వేత్త ప్రీతి రెడ్డి,సినీ కవి భారవి శాస్త్రవేత్త డాక్టర్ జి సతీష్ రెడ్డి సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొంటారని వేటూరి సతీమణి సీతా మహాలక్ష్మి అభినందనలు తెలుపుతారు అని వివరించారు

## ఈనెల 23వ తేదినుంచి అన్ని రకాల వాహనాల తనిఖీలను పద్మాలయా స్టూడియో ఏదురుగా నిర్వహిస్తాం-వెస్ట్ జోన్ ఆర్టీవో గంధం లక్ష్మి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: ఆర్టీవో వెస్ట్ జోన్ పరిధికి చెందిన వాహనాదారులకు సంబంధించిన నూతన రిజిస్ట్రేషన్,ఫిట్‌నెస్‌ల తనిఖీ పద్ధతి విధానం తొలిచొకేలోని తమ కార్యాలయం ఏదురుగాగల రోడ్డు పక్కనగల స్థలంలో కాకుండా ఈనెల 23వ తేదినుంచి జుబ్లీహిల్స్ అంబేద్కర్‌నగర్ పద్మాలయా స్టూడియో ఏదురుగానున్న రోడ్డు సర్వే నెం.403,రోడ్డు నెం.78 బ్లాక్ ఎఫ్-టీఎస్-1లోగల ఖాళీ ప్రదేశంలో నూతన వాహనాల రిజిస్ట్రేషన్ తనిఖీ,వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలను నిర్వహిస్తున్నట్లు వెస్ట్ జోన్ ఆర్టీవో గంధం లక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం తమ కార్యాలయం ఏదురుగానున్న రోడ్డు ప్రక్కనే తమ కిందిస్థాయి అధికారులు,సిబ్బంది కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ తనిఖీ,వాహనాల ఫిట్‌నెస్ తనిఖీని చేపడుతుండడంతో, తరచూగా తనిఖీలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండేవని,ట్రాఫిక్ సమస్యలు,వాహనాదారుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని,ఈనెల 23వ తేదినుంచి వెస్ట్ జోన్ పరిధికి సంబంధించిన వాహనాల రిజిస్ట్రేషన్లు,ఫిట్‌నెస్ ప్రక్రియకు సంబంధించిన తనిఖీలన్ని పద్మాలయా స్టూడియో ఏదురుగానున్న ఖాళీ ప్రదేశంలో చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ ఖాళీ ప్రదేశంలో నూతన వాహనాల రిజిస్ట్రేషన్లు,వాహనాల ఫిట్‌నెస్‌ల తనిఖీ చేయడంవల్ల వాహనాదారులకుకూడా ఎంతో అనుకూలంగా,ఏలాంటి ఇబ్బంది లేకుండా ఎంతో వీలు కలుగుతుందని,వాహనాదారులందరు ఈ విషయాన్ని పూర్తిగా గమనించి, వాహనాల తనిఖీ ప్రక్రియకు తమ కిందిస్థాయి అధికార,సిబ్బందికి పూర్తిగా సహకరించాలని ఆర్టీవో గంధం లక్ష్మి కోరారు. పూర్తి వివరాలకు ఫోన్ 91 9989240356 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

## జనావాసాల నడుమ గ్యాస్ గోదాం నిర్మాణాన్ని అడ్డుకోవాలి : ఖాజాపాషా





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధి లోని మౌలాలి డివిజన్ షఫీనగర్ లో జనావాసాల నడుమ నూతనంగా నిర్మిస్తున్న గ్యాస్ గోదాం నిర్మాణ పనులు తక్షణమే నిలిపి వేయాలని ఎంఐఎం సీనియర్ నేత, మల్కాజిగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాజాపాషా కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఎమ్మెల్సీ(ఎంఐఎం) మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఆఫందికి ఫిర్యాదు చేశారు. అనంతరం జీహెచ్ ఎంసీ గ్రేటర్ కమిషనర్ కు , మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఖాజాపాషా మాట్లాడుతూ...జనావాసాల నడుమ గ్యాస్ గోదాం ఏర్పాటు చేయవద్దని , ఇప్పటికే ఇక్కడే ఒక గ్యాస్ గోదాం ఉందని తెలిపారు. అతి పెద్ద మురికివాడ దళితులు ముస్లింలు అధికంగా నివసించే ఈ ప్రాంతంలో ఇళ్ళ మధ్య కొత్తగా రెండు గ్యాస్ గోదాం ల ఏర్పాటు చేయడానికి నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పుడైనా అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే దీనికి బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. ఈ విషయమై అధికారులు తక్షణమే స్పందించి జనావాసాల నడుమ ఏర్పాటు చేయనున్న గ్యాస్ గోదాంల నిర్మాణాలను అడ్డుకోవాలని ఖాజాపాషా కోరారు. లేని పక్షంలో స్థానిక ప్రజలు అందరం కలిసి ధర్నాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ట్రాఫిక్ రూల్స్‌పై పిల్లలకు అవగాహన కల్పించాలి-డ్రైవర్లకు రోడ్డు నిబంధనలు తెలిసి ఉండాలి

## -నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పిల్లలు పాఠశాలలకు వెళ్ళే సమయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,పాఠశాలల యాజమాన్యాలు పిల్లలపట్ల ప్రత్యేక బాధ్యత,శ్రద్ధను చూపాలని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అన్నారు. గురువారం రవీంద్ర భారతిలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల భద్రతపై పాఠశాల యాజమాన్యం,ఇతర శాఖలు నిర్వహించే బాధ్యతపై ఏర్పాటు చేసిన సమావేశంలో నగర పోలీస్ కమీషనర్‌తోపాటు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవీస్, కంటోన్మెంట్ బోర్డు సి.ఈ.ఓ. మధుకర్ నాయక్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ పిల్లలకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని,జిల్లాలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పాఠశాలల యాజమాన్యాలు గడువు తీరిన వాహనాలను నడిపితే అట్టి వాహనాలను సీజ్ చేయడమేగాక పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలల బయట,లోపల సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, వాహానాలను నడిపే డ్రైవర్లు వాహనాల సేఫ్టీతోపాటు రోడ్డు నిబంధనలు పాటిస్తూ పిల్లలను క్షేమంగా చేర్చేవిధంగా నిబద్ధతతో వాహనాలను నడపాలన్నారు. ప్రతి పాఠశాలల్లో సెక్యూరిటీ గార్డులు ఉండాలని, స్పీడ్ బ్రేకర్స్,వాహనాల స్పీడ్ తగ్గించి, తీసుకెళ్ళడం ఎంతో మంచిదని,ఫిట్‌నెస్‌లేని వాహనాలను ఇప్పటికే సీజ్ చేయడం జరిగిందని,మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 40 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని,ప్రతి బస్సుపై కూడా అత్యవసర ద్వారం అని తప్పక వ్రాయించాలని,మత్తు పదార్థాలు సేవించే వారిపై ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు. ట్రాన్స్‌పోర్ట్,విద్యా శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో పెద్ద ఏత్తున పాఠశాలల పిల్లలు ప్రమాదాలకు గురికాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రసంగిస్తూ జిల్లాలో అన్ని భద్రత లేని బస్సులనై నిఘా ఉంచాలని, పిల్లలపై శ్రద్ధ చూపవల్సిన బాధ్యత మనందరిపై ఉందని,దీన్ని ఒక సామాజీక బాధ్యతగా మనమందరం స్వీకరించి,నేటి బాలలే రేపటి భవిష్యత్తుకు పునాదులుగా నిలపవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. పోలీస్ శాఖ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 9వ,10వ తరగతి విద్యార్థులకు తగిన అవగాహన కల్పించడం ఎంతో మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి అధికారులు,రవాణా శాఖ అధికారులు,పాఠశాలల యాజమాన్యాలు ప్రమాదాల నివారణకు చేపట్టవల్సిన అంశాలపై ప్రత్యేకంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమీషనర్ రమేష్,స్కూల్ ఏడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య,ఆర్టీసి ఈ.డి. రాజశేఖర్,భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ,జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,స్వచ్ఛంధ సంస్థలు,పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కనక దుర్గా ఆలయంలో అన్నదాన కార్యక్రమం



రహ్మత్‌నగర్.మేజర్ న్యూస్ : డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్‌లో గల జగన్ మాత శ్రీ కనక దుర్గా ఆలయం ఆవరణలో శుక్రవారం ఆలయ కమిటీ వారు స్థానిక ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్ష్యులు వేముల యాదయ్య మాట్లాడుతూ జేష్ఠ మాసంలో భాగంగా చివరి శుక్రవారం కావడంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నప్రసాదం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేముల వెంకటేష్ , గొలుసుల ఎల్లయ్య, ముద్దంగుల బుచ్చయ్య, ముద్దంగుల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# బ్యూటీషియన్ శిక్షణ




ముషీరాబాద్, మేజర్ న్యూస్ : గాంధీనగర్ డివిజన్ వీవీగిరి కమ్యూనిటీ హాల్లోల యన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్యారడైజ్,నివి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత బ్యూటీషియన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ.పావని,బీజేపీ నేత వినయ్‌కుమార్,మహిళలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు పంపిణీ చేసిన

# ముత్తూట్ ఎం. జార్జ్ ఫౌండేషన్, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃముత్తూట్ ఎం. జార్జ్ ఫౌండేషన్, తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమంలో బాగంగా శుక్రవారం సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, పెన్, పెన్సిళ్ళు, స్కేల్స్ అందజేశారు. సమాజ హితం కోరుతు సమాజానికి తమ వంతు సహకారం అందించాలనే ఆకాంక్షతో ప్రభుత్వ పాఠశాల విధ్యార్థులకు మెటీరియల్స్ అందించామని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత పేర్కొన్నారు. సమాజంలోని పేదలు, అనాథలను ఆదుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరిస్తే బాగుంటుందని, మంచి సమాజ నిర్మాణానికి కృషి చేసినవారమవుతామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ దినేష్, ఉపాధ్యాయులు శేఖర్, రేటినేని వెంకటేశ్వర్‌రావు, పద్మ, ప్రసన్న, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, సంపత్, ముత్తూట్ ఎం. జార్జ్ ఫౌండేషన్ జోనల్ మేనేజర్ పి. అనూప్, రీజినల్ మేనేజర్ లక్ష్మినారాయణ,సామాజిక బాధ్యత విభాగం మేనేజర్ అవినాష్, మార్కెటింగ్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంకోసం వీ రీచ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన వీ హబ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహిళా పారి శ్రామి కవేత్తల సాధికారతకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన ప్రాముఖ్యమైన సంస్థ వీ హబ్ మహిళల స్టార్టప్ ప్రయాణానికి దోహదపడే ప్రీ-ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్ వీ రీచ్‌ను గురువారం బంజారహిల్స్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రాంగణంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొన్నారు. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో ఉన్న వ్యాపార సామర్థ్యాన్ని వెలికితీయడం, ప్రోత్సహించడం లక్ష్యంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన డిస్ట్రిక్టు బ్యూట్ క్యాంప్‌లద్వారా ఏంపికైన 120 మంది మహిళా పారిశ్రామికవేత్తలు రెండు బ్యాచ్‌లుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం వ్యాపార ఆలోచన దిశనుంచి వ్యాపారం స్థాపించి దశ వరకు సమగ్ర మద్దతు అందించేందుకు రూపొందించబడింది. ఇందులో బిజినెస్ నైపుణ్య శిక్షణ,ఆర్థిక ,డిజిటల్ లిటరసీ,మెటార్ షిప్,ఎక్స్పోజర్ విజిట్‌లు,ఎంఎస్ఎంఈ ఫార్మలైజేషన్‌కు అవసరమైన సహకారాన్ని అందించడంవంటి ఉన్నాయి. వీటివల్ల మహిళలు తమ స్వంత వ్యాపారాన్ని స్థాపించి దాన్ని స్థిరంగా అభివృద్ధి చేసుకునే అవకాశాలు పోందుతారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా పారిశ్రామికవేత్తలను సాధికారత కలిగించడం సమగ్ర అభివృద్ధికి ఎంతో కీలకమన్నారు. వీ రీచ్ వంటి కార్యక్రమాలు మహిళలకు ఆర్థిక అవకాశాలు కల్పించడమే కాకుండా,సమాజంలో ధీర్ఘకాలిక మార్పుని తీసుకురాగల సామర్థ్యం కలుగుతుందన్నారు. వీ హబ్ సీ.ఈ.ఓ. సీత పల్లచొల్ల ప్రసంగిస్తూ ఈ మూడు నెలల ప్రాగ్రాంలో బిజినెస్ నైపుణ్యాలు పెంపొందించుకున్న మహిళలు అవసరమైన బిజినెస్ రిజిస్ట్రేషన్లు సమకూర్చుకుని తమ వ్యాపార యూనిట్లను లాంఛనప్రాయంగా ప్రారంభించి,ఆర్థిక ప్రతిపత్తివైపు బాలు వేస్తారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహా ఎస్. తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష్ నాయుడు పుట్టిన రోజు వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు, వ్యాపారులు
- పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించిన సంజయ్‌కుమార్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష్ నాయుడు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు, నాయకులు, అభిమానులు నాయుడును స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్ రమేష్‌నాయుడుకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో తనదంటు ఒక ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతూ, సామాన్య, మధ్య తరగతి వర్గాలకు కూడా సొంతింటి కళను నిజం చేసే విధంగా రియల్ రంగంలో ముందుకు సాగుతున్న డా. రమేష్ నాయుడు రాబోయే రోజుల్లో సమాజంలోని పేదలందరికి తక్కువ ధరలో సొంతింటి కళ నెరవేర్చే విధంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో శ్రీశైలం యాదవ్, లగ్గోని శ్రీధర్‌గౌడ్, వేములయ్యగౌడ్, ఆనంద్‌రాజ్, సంతోష్‌కురు, కిరణ్‌గౌడ్, కాజా శ్రీనివాస్, సురేష్, సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ తదితరులు ఉన్నారు.

# కైసర్ నగర్‌పై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే వివేకానంద



గాజులరామారం మేజర్ న్యూస్ : మౌలిక వసతుల కల్పనలో కైసర్ నగర్ పై ప్రత్యేక దృష్టి సారించామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 125 గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొని ఉన్న సీసీ రోడ్డు పనులు, భూగర్భ డ్రైనేజీ పనుల సమస్యను ఎమ్మెల్యేకి తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామన్నారు. ఇదే కైసర్ నగర్ ప్రాంతంలో ప్రతీ గల్లీలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజ్ సదుపాయం కల్పించడంతో పాటు కైసర్ నగర్ ప్రధాన రహదారిని అభివృద్ధి పరిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మల్లారెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం మాధవి, ఈఈ కిష్టప్ప, వివిధ విభాగాల అధికారులు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, అజయ్ గుప్తా, మక్సూద్, సాయి బాబా, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, చందు సుంకరి, బోయిని మహేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సమ్మయ్య యాదవ్, రాములు గౌడ్, కరుణాకర్ రాజు, నవీన్, శివా నాయక్, ప్రసాద్, జునైద్, గౌస్, నయీం, శ్రీనివాస్ యాదవ్, కిషోర్, వాహీద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా, మామి తదితరులు పాల్గొన్నారు.

# చాణక్యపురి జలమండలి కార్యాలయంలో పత్తా లేని అధికారులు

● కార్పొరేటర్ ఆకస్మిక తనిఖీలో ఖాళీ కుర్చీలు దర్శనం ● రిజిస్టర్‌లో ఐదు నెలలుగా కానరాని అధికారుల సంతకాలు ● అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంపై కార్పొరేటర్ 'ప్రేమ్' ఆగ్రహం ● జలమండలి ఎండికి ఫిర్యాదు చేస్తా: కార్పొరేటర్ ప్రేమ్ కుమార్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహ రిస్తూ, కనీసం ప్రజలకు అందుబాటులో ఉండ కుండా, ప్రజాప్రతినిధులకు కూడా జవాబు దారిగా లేకుండా పోతున్న చాణక్యపురి జలమండలి అధికారులు, సిబ్బందిపై తాను జలమండలి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. చాణ క్యపురి జలమండలి అధికారులు, సిబ్బందిపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై గురువా రం ఆయన, చాణిక్యపురి సెక్షన్ కార్యాల యానికి వెళ్లారు. ఆ సమయంలో డీజీఎం, మేనేజర్ల కార్యాలయాలలో ఖాళీ కుర్చీలు దర్శనమివ్వడంతో కార్పొరేటర్ అసహనం, అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో కార్పొరేటర్ వెంటనే కార్యాలయంలో ఉన్న అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. గత 5 నెలలుగా అధికారులు ఆ రిజిస్టర్ లో సంతకాలు చేయక పోవడాన్ని గమనించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడు తూ..అధికారులు బాధ్యతరహితంగా పని చేస్తున్నారని, వివిధ కాలనీలలో ఉన్న స్థానిక సమస్యలపై ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేద న్నారు. ప్రజల నుంచి వారి సమస్యలపై ఫిర్యాదు చేస్తే, మేము ఫోన్ చేసినా సమాధా నం ఇవ్వక పోవడం గర్హనీయమన్నారు. వాటర్ లైన్ మెన్ లు కూడా తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని, వీరందరి పని తీరుపైన తాను జలమండలి ఎండికి ఫిర్యాదు చేస్తానని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోరి.సత్యమూర్తి, నాయకులు బ్రహ్మయ్య, రత్నభూషణ్, రాము, రామక్రిష్ణ, కృష్ణవేణి, మౌసిన్,మోహిన్, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## కంటోన్మెంట్ బోర్డు కొత్త ప్రెసిడెంట్ బ్రిగేడియర్ రాజీవ్

### శుభాకాంక్షలు తెలిపిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ బోర్డు మీటింగ్ లో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు కొత్త బోర్డు ప్రెసిడెంట్ గా బాధ్యతలు తీసుకున్న బ్రిగేడియర్ రాజీవ్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,కంటోన్మెంట్ ప్రాంతంలో నీటి సరఫరాకు సంబంధించి వాటర్ బోర్డ్ సరఫరా చేసే 1 ఎంజిడి అదనపు నీటిని నిలువ చేసుకునే సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్లు నిర్మించడానికి సిద్దంగా ఉన్న నేపథ్యంలో అనువైన ప్రాంతాలను గుర్తించి నివేదిక అందించాలని ఎమ్మెల్యే కోరారు రామన్న కుంటను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని బోర్డు నుంచి ఎన్వోసి ఇవ్వాల్సి ఉందని ఎమ్మెల్యే బోర్డు మీటింగ్ లో ప్రస్తావించారు అలాగే ప్రజాస్వామ్యంలో ఐదేళ్లకు ఓ సారి ఎన్నికలు జరగాలని, కంటోన్మెంట్ లో గత ఐదేళ్లు గా ఎన్నికలు జరగకుండా నమినేటెడ్ సభ్యులతో పాలన సాగుతోందని, కంటోన్మెంట్ లో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటే ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించే వెసులు బాటు ఉంటుందని కంటోన్మెంట్ లో బోర్డు ఎన్నికలు జరిపించేలా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే బోర్డ్ ప్రెసిడెంట్ ను కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ ప్రెసిడెంట్ బ్రిగేడియర్ రాజీవ్, సిఇవో మధుకర్ నాయక్, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద, ఇతర బోర్డు అధికారులు పాల్గొన్నారు.

## నిషేధిత సమయాల్లో వాహనాల రాకపై బహదూర్ పురా ట్రాఫిక్ సీఐ స్పెషల్ డ్రైవ్

### పలు వాహనాలకు జరిమానా




చార్మినార్, మేజర్ న్యూస్: నిషేధిత సమయాలలో నిబంధనలను ఉల్లంఘిస్తూ హైదరాబాద్ నగర ంలోకి ఎంట్రీ ఇస్తున్న వాహనాల కట్టడిపై బహదూర్ పురా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎన్. కరుణ కుమార్ స్పెల్ డ్రైవ్ నిర్వహించారు. శుక్రవారంనాడు ఉద్దయం 8 గంటలకు ఆరాంఘర్ ఎక్స్ రోడ్ నుండి బహదూర్పురాలోని నెహ్రూ జూలాజికల్ పార్క్ సమీపంలోని నిషేధిత నో ఎంట్రీ వాహనాలపై సీఐ ఎన్.కరుణ కుమార్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి నిషేధిత సమయంలో నగరంలోకి ఎంట్రీ ఇచ్చిన పలు ప్రైవేటు బస్సులు, ఇతర భారీ వాహనాలకు జరిమానా విధించారు. అదే సందర్భంలో ఒక ఆర్ఎంసీ వాహనాన్ని ఆర్టీఏ చెక్ రిపోర్ట్‌తో ఆర్టీఏకు పంపారు. నిషేధిత వాహనం ట్రాఫిక్ రద్దీకి కారణమవుతోందని, రోడ్డుపై ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తోందని. నిషేధిత వాహనాల యజమానులు/డ్రైవర్లు నిషేధిత ప్రవేశ సమయంలో రావద్దని ఈ సందర్భంగా బహదూర్ పురా ట్రాఫిక్ సీఐ ఎన్. కరుణ కుమార్ సూచించారు.

# భక్తులకు సకల సౌకర్యాలు కల్పన

● దర్శనానికి ఒకే రకమైన పాస్ జారీ ● కల్యాణం టిక్కెట్ రూ.3వేలు ● సంకల్ప పూజ టిక్కెట్ వెయ్యి రూపాయలు ● బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానం ఈఓ మహేందర్ గౌడ్



అమీర్ పేట,మేజర్ న్యూస్: జూలై 1న జరగనున్న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణానికి సర్వసన్నద్ధంగా ఉన్నామని బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ఈఓ మహేందర్ గౌడ్ ప్రకటించారు.ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కల్యాణోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారని పేర్కొన్నారు.కాబట్టి ఉత్సవాల్లో ఎటువంటి అనుకోని సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా భక్తుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు.అందులో భాగంగా ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. హెల్త్ క్యాంపులు, ఫైర్ సర్వీసులు,అంబులెన్స్ వంటివి సత్వర స్పందనతో పని చేసేలా సన్నద్ధం చేస్తున్నామన్నారు.అదే విధంగా భక్తులకు మొబైల్ టాయిలెట్స్ అందుబాటులోకి తెస్తున్నామన్నారు.రద్దీ ఎక్కువైనా,ఇతర అనుకోని ప్రమాదం జరిగినా భక్తులు బయటపడేందుకు ఎమర్జెన్సీ గేట్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.గతంలో వివిధ రకాల టిక్కెట్లు ఉండేవన్నారు.వాటి వల్ల సమస్యలు వస్తున్నట్లు గుర్తించామన్నారు. అందుకే ఈ ఏడాది ఒకే రకమైన వీఐపీ పాసును జారీ చేస్తున్నామని వెల్లడించారు. ఎల్లమ్మ కల్యాణంలో భాగమయ్యే భక్తులకు విక్రయించే టిక్కెట్టు ధరను రూ. 3వేలుగా నిర్ణయించామన్నారు.కేవలం 150 టికెట్లు అవకాశం కల్పిస్తున్నమని,ఒక్కో టికెట్ కు ఇద్దరికి మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ ఏడాది ఎల్లమ్మ తల్లి కల్యాణ సంకల్ప పూజా విధానం ప్రవేశపెడతామన్నారు.భక్తులు టిక్కెట్టుకు వెయ్యి రూపాయలు చెల్లిస్తే కల్యాణంలో వారి గోత్ర నామాలతో పాటు సంకల్ప పూజ నిర్వహించి ప్రసాదాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అయితే కల్యాణ వేదికకు వారికి అనుమతి ఉండదన్నారు. భక్తులు కూడా కల్యాణోత్సవాలకు విచ్చేసి ఆనందోత్సాహాలతో, భక్తి ప్రపత్తులతో క్రమ శిక్షణను పాటిస్తూ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈఓ కోరారు.ఈ సమావేశంలో దేవస్థానం చైర్మన్ సాయిబాబా గౌడ్, సూపరింటిండెంట్ హైమవతి,శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ఆంధ్రప్రదేశ్‌లో ఆన్ లైన్ మోసాలపై ఎయిర్ టెల్ ఉక్కుపాదం

## రియల్ టైమ్ లో 8.0 మిలియన్ యూజర్లను కాపాడింది




హైదరాబాద్, మేజర్ న్యూస్: పెరుగుతున్న ఆన్లైన్ మోసాల నుంచి ఆంధ్రప్రదేశ్లోని కస్టమర్ లను రక్షించే మిషన్ లో భారతీ ఎయిర్టెల్ (ఎయిర్టెల్) గణనీయమైన పురోగతిని ప్రకటించింది. ఏఐ ఆధారిత ఫ్రాడ్ డిటెక్షన్ సిస్టమ్ ను దేశవ్యాప్తంగా విడుదల చేయడంలో భాగంగా, ఎయిర్టెల్ తన అధునాతన ఫ్రాడ్ డిటెక్షన్ సిస్టమ్ ను ప్రారంభించిన 36 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 8.0 మిలియన్లకు పైగా కస్టమర్ లను విజయవంతంగా రక్షించింది. ఉదాహరణకు, విజయవాడ నివాసికి ఒక అనుమానాస్పద మెసేజ్ వస్తే, "మీ ప్యాకేజీ ఆలస్యమైంది. యూజర్ ఒక హెచ్చరిక మెసేజ్ కి రీడైరెక్ట్ చేయబడ్డాడు. బ్లాక్ చేయబడింది. ఎయిర్ టెల్ ఈ సైట్ ను ప్రమాదకరంగా గుర్తించింది! ఇదంతా తక్షణమే. ఈ రియల్ టైమ్ ఇంటర్ సెప్షన్ వినియోగదారులు అన్ని రకాల మోసాలకు గురికాకుండా నిరోధిస్తుంది. భారతీ ఎయిర్ టెల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సిఇఒ అజయ్ అనంతపద్మనాభన్ మాట్లాడుతూ, అన్ని రకాల మోసాల నుండి మా వినియోగదారులను రక్షించడం మా ప్రధాన లక్ష్యం. ఈ పరిష్కారాన్ని ఉచితంగా అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఈ రంగంలో మా సామర్థ్యాలను మెరుగుపరచడం మరియు వినియోగదారుల తక్షణ అవసరాలను తీర్చడానికి %ూ×% ఆధారిత ఫ్రాడ్ డిటెక్షన్ సిస్టమ్ అవసరం. మా పరిష్కారం ఆంధ్రప్రదేశ్ వినియోగదారులకు సైబర్ మోసాల నుంచి బలమైన రక్షణను అందిస్తుందని మేము నమ్ముతున్నాము. వారు డిజిటల్ ప్రపంచాన్ని ఆత్మవిశ్వాసంతో అన్వేషించగలగడం కోసం ఇది సహాయపడుతుంది. ఇదిపై స్పందిస్తూ, ఈ మేరకు ఏపీ సైబర్ క్రైమ్స్ ఐజీ. ఆకే రవికృష్ణ ఐపీఎస్ తెలిపారు."ఎయిర్టెల్ బృందం మాకు కమ్యూనికేట్ చేసినందుకు మరియు దాని లక్ష్యాలు మరియు కార్యాచరణ వ్యూహాలతో సహ మోసాన్ని గుర్తించే పరిష్కారాలకు సంబంధించి వారి ప్రయత్నం గురించి వివరణాత్మక సమాచారాన్ని పంచుకున్నందుకు మేము సంతోషంగా ఉన్నాము. రాష్ట్రంలో పెరుగుతున్న స్పామ్, కుంభకోణాల సమస్యలను పరిష్కరించడానికి కంపెనీ చేస్తున్న ప్రయత్నాలను, అలాగే మిలియన్ల మంది పౌరులను రక్షించడంలో కంపెనీ నిబద్ధతను సైబర్ క్రైమ్ వింగ్ ప్రశంసించింది. టెలికాం సంబంధిత మోసాల్లో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు సిద్ధంగా ఉన్న పరిష్కారాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ విలువైన ఫీడ్ బ్యాక్ అందించింది.

# అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జీవనశైలిగా యోగా

- 2014లో ఐక్యరాజ్యసమితి వేదికగా భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రతిపాదన
- మానవత్వానికి మార్గదర్శకం-యోగా
- - పుట్టా రామకృష్ణ
- ప్రపంచ యోగా వారోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

భారతదేశ ప్రాచీన సంస్కృతికి ప్రతీకగా నిలిచిన యోగా, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జీవనశైలిగా విస్తరించింది. ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకునే ప్రపంచ యోగా దినోత్సవం, ఈ విశిష్ట సంప్రదాయాన్ని ప్రపంచానికి గుర్తు చేస్తోంది. 2014లో ఐక్యరాజ్యసమితి వేదికగా భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రతిపాదనతో ఈ దినోత్సవానికి ఆద్యంతం రూపు వచ్చింది. ఆ ప్రతిపాదనకు అద్భుత స్పందనగా 177 దేశాలు మద్దతు తెలిపాయి. 2015 జూన్ 21న మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవం జరగడం భారత దేశానికి గర్వకారణం.

యోగా మానవత్వానికి మార్గదర్శకం ఆధునిక జీవనశైలిలో శారీరక మరియు మానసిక ఆరోగ్యం మీద ప్రమాదకర ప్రభావాలు చూపుతున్న నేపథ్యంలో, యోగా అనేది శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ప్రశాంతతను అందించే అనురూప మార్గంగా నిలుస్తోంది. శ్వాస నియంత్రణ, ఆసనాలు, ధ్యానం అనే మూడు ప్రధాన అంచెల ద్వారా యోగా వ్యక్తిని లోతైన అంతరాత్మతో అనుసంధానిస్తుంది.

పురాతన భారతీయ గ్రంథాలలోనూ, హిమాలయ ప్రాంతాల్లో తపస్సు చేసిన మహర్షుల జీవితాల్లోనూ యోగానికి విశిష్ట స్థానం ఉంది. పతాంజలి మహర్షి



రచించిన యోగసూత్రాలు యోగా శాస్త్రానికి మూలాధారంగా నిలిచాయి.

మతపరమైన అపోహలపై స్పష్టత అవసరం యోగా కేవలం హిందూ మతానికే పరిమితమని వచ్చే అపోహలు నిరాధారమైనవే. యోగా ఒక జీవన పద్ధతి ా మతాధారిత కాకుండా, ఆరోగ్య సాధనకు ఉపయోగపడే మార్గం. బౌద్ధం, జైనం వంటి మతాలలోను యోగానికి ప్రాధాన్యం ఉంది. ఇదే స్పష్టతతో ఇటీవల 47 ముస్లిం దేశాలు కూడా యోగా దినోత్సవాల్లో పాల్గొనడం గమనార్హం.

**విద్య, ఆరోగ్యం, మానసిక ఒత్తిడిపై యోగా ప్రభావం..** విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెంచడంలో యోగా కీలకపాత్ర పోషిస్తోంది. కొన్ని పాఠశాలలు ఇప్పటికే యోగాను తరగతులలో భాగం చేశాయి. ఆరోగ్య పరంగా ా ఊబకాయం, బీపీ, డయాబెటిస్, వెన్నెముక, గుండెజబ్బులు వంటి అనేక సమస్యల నివారణలో యోగా సహాయకారి. అమెరికాలోని మియామీ యూనివర్సిటీ చేసిన పరిశోధన ప్రకారం, యోగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

మానసిక ఒత్తిడి ా ఆధునిక కాలంలో ప్రజలలో ఒత్తిడి, ఆందోళన పెరుగుతున్న తరుణంలో, యోగా ఒక సమగ్ర పరిష్కారంగా నిలుస్తోంది.

**ఒక సమగ్ర మార్గం యోగాబీ..** యోగా అనేది కేవలం వ్యాయామ పద్ధతి కాదు. ఇది శరీరం, మనస్సు, భావోద్వేగాలు, అంతఃశక్తి %–% ఇవన్నింటినీ సమన్వయం చేసే జీవన విధానం. ఇది మనిషిని స్వీయ పరిణతి, ఆత్మవిశ్వాసం, అంతరజ్ఞానం వైపు నడిపించే మార్గం. ప్రపంచం విభజన, పోటీ, భౌతికత పట్ల ఆతృతలో ఉన్న ఈ కాలంలో ా యోగా అనేది శాంతి, ఐక్యత మరియు మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. మనిషి తనను తాను విశ్లేషించుకునే సాధనంగా, జీవితాన్ని బలంగా తీర్చిదిద్దే సాధనంగా యోగా మారుతోంది. ప్రతి ఒక్కరు రోజుకు కొంత సమయం యోగ కి కేటాయించాలని, పెద్దలు అందించిన యోగ ఒక్కసారి అందరూ గుర్తుచేసుకోవాలని పుట్టా రామకృష్ణ సూచించారు.

# ఆర్పీఎల్‌లో హైదరాబాద్ హీరోస్ హ్యాట్రిక్ విజయం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జీఎంఆర్ రగ్బీ ప్రీమియర్ లీగ్ (ఆర్పీఎల్) తొలి సీజన్‌లో హైదరాబాద్ హీరోస్ మరో సంచలన విజయంతో హ్యాట్రిక్ సాధించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో హీరోస్ 43–12 స్కోరు తేడాతో కళింగ బ్లాక్ టైగర్స్ ను చిత్తు చేసింది. వరుసగా మూడో విజయంతో హీరోస్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ హీరోస్ ఏడు ట్రైలను సాధించింది. జట్టులోని ఆరుగురు ఆటగాళ్లు ట్రైలు చేసి తమ సత్తా చాటారు. జోజి నాసోవా రెండు ట్రైలతో అద్భుత ప్రదర్శన కనబరచగా, టెరియో తమాని నాలుగు ట్రైలను కన్వర్ట్ చేసి జట్టుకు అదనంగా 8 పాయింట్లను అందించాడు. ఈ మ్యాచ్ ఆరంభం లో కళింగ బ్లాక్ టైగర్స్ దూకుడు ప్రదర్శించింది. పెర్రీ బేకర్ సాధించిన మొదటి ట్రైతో హీరోస్‌ను కాస్త ఆశ్చర్యపరిచింది. అయితే, అక్కడి నుంచి హైదరాబాద్ హీరోస్ తమ ఆధిపత్యాన్ని చెలాయించింది. మోతు ఒపెటాయ్, జావేద్ హుస్సేన్ సాధించిన ట్రైలు హైదరాబాద్‌కు కీలకమయ్యాయి. వీటికి తోడు టెరియో తమాని చేసిన రెండు కన్వర్షన్లు జట్టుకు ఆధిక్యాన్ని తెచ్చాయి. సగం అర్ధభాగానికి ముందు దీపరాజ్ రాజభోసలే ట్రై చేయగా, మారిస్ లాంగ్‌బాటమ్ కన్వర్షన్ తో టైగర్స్ కేవలం 2 పాయింట్ల దూరంలో నిలిచి మ్యాచ్‌ను మరింత ఉత్కంఠగా మార్చింది .కానీ, రెండో అర్ధభాగంలో హైదరాబాద్ హీరోస్ తమదైన ముద్ర వేసింది. మూడో క్వార్టర్‌లో టెరియో తమాని, మాక్స్ రోడిక్, జోజి నాసోవా ఒక్కో ట్రై సాధించారు. టెరియో కన్వర్షన్ల ద్వారా మరో ఆరు పాయింట్లు అందించాడు. దీంతో 4 నిమిషాల ఆట మిగిలి ఉండగా హీరోస్ 33–%–%12తో భారీ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆఖరి క్వార్టర్‌లో మాన్యువల్ మోరెనో, జోజి నాసోవా మరో రెండు ట్రైలు సాధించి హీరోస్ విజయాన్ని ఖాయం చేశారు. అద్భుతమైన 16 నిమిషాల ఆటతీరుకు టెరియో తమాని 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్నాడు. కాగా, హైదరాబాద్ హీరోస్ శనివారం జరిగే తర్వాతి మ్యాచ్‌లో ముంబై డ్రీమర్స్‌తో, ఆదివారం జరిగే పోరులో బెంగళూరు బ్రేవ్‌హార్ట్స్ తో మరోసారి తలపడనుంది.

## అమ్మా,నాన్న, బాల్యం. ఓ పల్లె ...పుష్పగిరి 'గండదీపం' కవిత్వం!

### కవిత్వంలో పల్లె..'బలగం' ఈ కవిత్వం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : యువకవి విశ్వనాధుల పుష్పగిరి తాజా కవిత్వం 'గండదీపం '.ఈ స్వీయ కవితాపుస్తకంలో 28 కవితలు ఉన్నాయి. అమ్మ,నాన్నా,బాల్యం ,కవి స్వస్థలం ఓ పల్లె చుట్టూ అల్లుకున్న కవిత్వం ఇది. చకచకా చదివి పక్కన పడేసే కవిత్వం కాదు ఇది ..కవి జీవితం చుట్టూ అల్లుకున్న ఆత్మీయ బంధం..కవి మనసులో ఇంకి పోయి విడదీయలేని రక్త బంధంగా ఈ కవిత్వం ఉంటుంది ఈ కవిత్వం చదివిన వారిని అదే లోకంలోకి తీసుకువె ళ్థుంది.పల్లెను వదిలి పట్నానికి వచ్చిన మన జీవితాలను ఒక్కసారి మనకు గుర్తుచేస్తుంది ఈ కవిత్వం.పూర్తి తెలంగాణ జాతి భాషలో తనతో పెరిగిన ఊరి జనాలు మాట్లాడుకున్న భాషలోనే ఈ కవిత్వం ఉంటుంది.నల్గొండ జిల్లా పల్లెప్రజలు మాట్లాడుకునే మాతృభాష ఇది.గతకాలపు ఊరిలోని జీవన చిత్రమిది.కులవృత్తి చేసుకునే పల్లెజనులు. వాటి చుట్టు అల్లుకున్న జీవితం..ఆధునిక కాలంలో రైతుల జీవితం ఎలా ధ్వంసమైందో ఈ కవిత్వంలో కవి ఆవేదన మనకు కన్పిస్తుంది.కళాత్మకత, ఆధ్యాత్మికత, పల్లీయుల జాతి బాష మేళవించి ఓ జీవితాన్ని కవిత్వం చేసాడు పుష్పగిరి.కవి తానుపల్లె నుండి కదిలి వచ్చిన ప్రస్థానాన్ని ,మారిన పల్లె జీవితాలను కవితల్లో చూపాడు. తెలంగాణంటే రాజులు,రాజ్యాలు,రాజరికాలు,పజ్జాలు,,కవిత్వాలు..కవులు మాత్రమే కాదు..శ్రమ ,వృత్తి ,ఉత్పత్తి–అంటాడు కవి పుష్పగిరి!, పుట్టెడొడ్లు పట్టె జోలె కట్టుకుని:పాలువోసుకున్న కంకి కంకికి పొలుదిర్గితే/నీళ్ళు వోసుకున్న బూమి గన్నది బుక్కెడు బువ్వను(పేజీ33), అమ్మంటే జ్ఞాపకం కాదు!/మనం కాట్ల గలిసినా మరువని చనుబాల రుణం(పేజీ38),నెత్తురింకిన ఈ మట్టి మాయమ్మనొసటి కుంకుమ/నడింట్ల పుట్లకొద్ది రాసులు సాలం కడాల మోతలు(పేజీ54),గూన పెంకల మీద గయ్యాళి వాన/షెడెవోయిన సౌడు మిద్దెకు దిమ్మిస తాళం/కవేలు కింద గిన్నెలు జబ్బలు తాంబాలాలు/ఈడ్చికొడుతున్న వానకు ఇల్లంత ఇగము(పేజీ63),గూనలు బాణలు,సార మీద సాక వోసుకుని /వాముల కాలి కుమ్మరి చేతిల ఔరేణిలయ్యి/కాటికి కూటికి కుడుపుకు ఇడుపుకు పెండ్లి పేరంటాండ్లకు/ముగ్గులు దిద్దుకుని ముత్తయిదువులయినయి (పేజీ66),తెల్లారి పొద్దువూకుతున్నదో../పొద్దూకి తెలవారుతున్నదో..(పేజీ 70), ఓ సంచారి:/జీవుల పాదాల జాడలు వదిలి పెట్టిపోతున్నవు/ఆ పాదాలకు హృదయమొకటున్నది/సడిలేక మట్టిమీద మొలకె త్త నేర్చిన తత్వం నేర్పిపోతున్నవు(పేజీ83),కొలిమి నింగలాల పోలిమీద కోటొక్క కొడవండ్ల కోలాటం/కాలువకింద మూరెడు మున్నూట వాలు కొడవండ్లు/కలువుదీసే లిక్కి తోడు నెమలీక పదును కక్కు కొడవండ్లు(పేజీ06)తెలంగాణ భాషా సౌందర్యాన్ని చిత్రిక పట్టిన జీవభాష ఈ కవిత్వం!!

## డాక్టర్లు, సిబ్బంది హాజరు పట్టిన పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, మేజర్ న్యూస్: రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అప్రమత్తంగా చర్యలు తీసుకుంటున్నారు. చింతలబస్తిలోని హాస్పిటల్‌ను ఆకస్మికంగా సందర్శించిన మంత్రి, టీపీసీసీ కార్యదర్శి విజయ రెడ్డి తో కలిసి డాక్టర్లు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఫీల్డ్ లో ఉన్న సిబ్బంది పనితీరు, అబ్సెంట్ ఉన్నవారి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం రంగాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆసుపత్రులలో సక్రమ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి, ఆసుపత్రిలో ఇన్ పేషెంట్స్, అవుట్ పేషెంట్స్ సంఖ్య, గర్భిణీ స్త్రీలు ఎంతమంది వచ్చారు వంటి వివరాలను ఆరా తీశారు. మందుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్‌పై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను కోరారు. చింతలబస్తి హాస్పిటల్ లో చికిత్స ఎలా జరుగుతుందో, రోగులకు ఎలా సేవలందిస్తున్నారు అనే విషయాలను స్వయంగా చూశానని తెలిపారు. హైదరాబాద్ ఇంచార్జి మంత్రిగా, జిల్లా కలెక్టర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌లతో కలిసి తాను మూడు అంశాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు.ఆసుపత్రుల తనిఖీలు, పాఠశాలలు, హాస్టళ్ల పరిశీలన, శానిటేషన్ పరిస్థితులపై మానిటరింగ్ భవిష్యత్తులో ఇటువంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రజలు తమ వద్ద ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ విధానాలు అమలు అవుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు

# 1100 మంది విద్యార్థులు

● 25 మంది ఉపాధ్యాయులు... ● హయత్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇదీ పరిస్థితి..! ● జూనియర్ అసిస్టెంట్, అటెండర్, నైట్ వాచ్‌మెన్ కూడా లేరు
● కొనసాగుతున్న అడ్మిషన్లు.. ఈ ఏడాది 200పైగా జాయిన్ అవుతారని అంచనా ● సిబ్బంది కొరతతో బోధనకు ఇబ్బందులు
● ప్రభుత్వం దృష్టిసారించాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ప్రైవేట్కు దీటుగా ఇక్కడ నాణ్యమైన విద్యను అందిస్తాం.. కార్పొరేట్కు తలదన్నేలా మా పాఠశాలలో ఫలితాలు వస్తున్నాయి.. ప్రతి విద్యార్థికి ఉచిత విద్య, పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం.. అంటూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు బడిబాట కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా, కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది కొరత ఏర్పడుతున్నది. దీనిపై సర్కారు దృష్టిసారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు...





హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఆ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థానంలో ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం ఇక్కడ విద్యనభ్యసించిన వారు కూడా ఈ స్కూల్ నుంచి వచ్చిన వారున్నారు. ఇంత మంది ప్రతిభావంతులను తీసుకొచ్చిన ఈ పాఠశాల ఇప్పుడు ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బందులు పడుతోంది. టీచర్లు సరిగా లేక సిబ్బంది కొరత సైతం ఏర్పడి ఆ సర్కారు బడే హయత్ నగర్ ఉన్నత పాఠశాల. ప్రస్తుతం ఈ స్కూల్లో విద్యార్థులు దండిగానే ఉన్నా, పాఠాలు చెప్పే పంతుళ్లు లేకపోవడం సమస్యగా మారింది. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**సిబ్బంది కొరత..**

హయత్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 10 వ తరగతి వరకు కొనసాగుతోంది. ఇప్పటికే దాదాపు 1100 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి 25 మంది టీచర్లు పాఠశాలు చెబుతున్నారు. కానీ, 40 మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట, 25 మంది బోధన చేస్తుండడంతో పూర్తిస్థాయి తరగతులు చెప్పేందుకు ఇబ్బందులు పడుతున్నారు. స్పెషల్ క్లాసులంటూ విద్యార్థులపై దృష్టిసారిస్తున్నా, ఉపాధ్యాయుల కొరత పాఠశాలను వేధిస్తూనే ఉన్నది. ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు పాఠాలు చెప్పేందుకు ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని తెలుస్తోంది. అంతేకాకుండా పాఠశాలకు జూనియర్ అసిస్టెంట్, అటెండర్, నైట్ వాచ్మెన్ కూడా లేకపోవడం పాఠశాలకు మరో సమస్యగా మారింది.

**వాచ్మెట్ లేకపోవడంతో ఇబ్బందులు..**

చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా స్థానికంగా ఉన్న అనేక కాలనీల్లో నుంచి హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు ఎంతో మంది వస్తుంటారు. కానీ, పాఠశాల కొనసాగినంత వరకు ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది ఉంటారు. స్కూల్ నుంచి విద్యార్థులు వెళ్లిన తర్వాత పాఠశాలను చూసుకునేందుకు ఇక్కడ ఎవరూ ఉండకపోవడం సమస్యగా మారింది. నైట్ వాచ్మెన్ లేకపోవడంతో పాఠశాలకు భద్రత కరువైంది. గతంలో ఇక్కడ చదువుతున్న విద్యార్థిని స్కూల్ విడిచాక ఇంటికి వెళ్లగా, ఆ అమ్మాయి కనిపించడం లేదని స్థానికంగా ఉన్న పీఎస్లో కంప్లైంట్ చేశారు. కేసు చేధనలో భాగంగా స్కూల్కు వెళ్లిన పోలీసులు అక్కడ తాళం వేసి ఉండడంతో ప్రిన్సిపల్కి ఫోన్ చేసి రప్పించి, ఓపెన్ చేయించి తరగతి గదులను చెక్ చేశారు. కాగా, ఈ కేసులో ఆ విద్యార్థిని వాళ్ల ఇంటి సమీపంలోని స్నేహితురాలి వద్ద ఆడుకుంటూ ఉండగా, ఆచూకీ లభించింది. గతేడాది స్కూల్ విద్యార్థులు స్కూల్ విడిచాక అందరూ కలిసి గేట్ వద్ద ఆడుకుంటుండగా, గేటు విరిగి ఓ విద్యార్థిపై పడి ఆ బాలుడు మృతిచెందాడు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవడానికి స్కూల్ వద్ద నైట్ వాచ్మెన్ ఉండాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

**కొనసాగుతున్న అడ్మిషన్లు..**

హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే దాదాపుగా 1100 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, ఈ ఏడాది మరో 200 మంది విద్యార్థులు జాయిన్ కానున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో అడ్మిషన్లు జోరుగా సాగుతున్నాయి. కానీ, ఇక్కడ సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడమే ప్రధాన సమస్యగా మారిందని, ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బజాజ్ అలియంజ్ అందించే 'మీ కోసం' తెలంగాణ ప్రజల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఒక హెల్త్ ఇన్సూరెన్స్

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ తెలంగాణ నివాసుల నిర్దిష్ట ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి శ్రద్ధతో రూపొందించబడిన 'మీ కోసం' అనే ఒక సరికొత్త హెల్త్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్ను ప్రవేశపెట్టింది. 'మీ కోసం' అనేది కేవలం ఒక హెల్త్ ప్లాన్ మాత్రమే కాదు, తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడిన కవరేజ్తో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను రాష్ట్ర ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి చూపే నిబద్ధత. ప్రాంతాల వారీగా ఆరోగ్య సంరక్షణ సవాళ్లు, ఖర్చులు మరియు అందుబాటులో ఉండే చికిత్స మారుతుంటాయి అని అర్థం చేసుకున్న బజాజ్ అలియంజ్, అందరికీ ఒకే రకమైన పరిష్కారం అందించడానికి బదులుగా వ్యక్తిగతీకరించిన కవరేజ్ అందించడానికి 'మీ కోసం' ను రూపొందించింది. తెలంగాణ రాష్ట్రంలోని ఆసుపత్రి మౌలిక సదుపాయాలు మరియు ధరలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో నివసించే ప్రజలు తమకు అవసరమైన రక్షణను పొందే విధంగా ఈ ప్లాన్ ప్రత్యేకంగా వారి కోసం రూపొందించబడింది.. రూ.5 లక్షల నుండి రూ.20 లక్షల వరకు ఉండే ఫ్లెక్సిబుల్ ఇన్సూరెన్స్ మొత్తం ఎంపికలతో, యువ ప్రొఫెషనల్స్ నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ వారి ప్రత్యేక హెల్త్కేర్ అవసరాలకు తగిన కవరేజ్ ఎంపికను 'మీ కోసం' అందిస్తుంది ఇన్పేషెంట్ హాస్పిటలైజేషన్, ప్రీ-మరియు పోస్ట్-హాస్పిటలైజేషన్ ఖర్చులు మరియు డే కేర్ విధానాలతో సహా విస్తృతమైన కవరేజీని 'మీ కోసం' హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్ అందిస్తుంది. ఇది రోబోటిక్ సర్జరీలు మరియు స్టెమ్ సెల్ థెరపీ వంటి అధునాతన చికిత్సలకు కూడా కవరేజ్ అందిస్తూ పాలసీదారులకు ఆధునిక వైద్య సంరక్షణ అందుబాటులో ఉండే విధంగా నిర్ధారిస్తుంది. ప్రోడక్ట్ లాంచ్ కార్యక్రమంలో బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి మరియు సిఇఒ డాక్టర్ తపన్ సింఘేల్ మాట్లాడుతూ, "భారతదేశపు బలం దాని భిన్నత్వంలో ఉంది, అందుకు హెల్త్కేర్ కూడా మినహాయింపు కాదు. మీ కోసం రూపొందించబడిన ఇన్సూరెన్స్ – 'మీ కోసం' తో ప్రతి రాష్ట్రం యొక్క ప్రత్యేకమైన మెడికల్ ఎకోసిస్టమ్కు తగినట్లుగా మేము హెల్త్ ఇన్సూరెన్స్ను పునర్నిర్వచిస్తున్నాము. చికిత్స ఖర్చుల నుండి వ్యాధుల లక్షణాలు వరకు, ఆరోగ్య సంరక్షణ సవాళ్లు అన్ని ప్రాంతాల వారీగా మారుతూ ఉంటుంది, మరియు ఈ వాస్తవాన్ని తగినట్లుగా ఇన్సూరెన్స్లో మార్పులు రావాలి. ప్రతి భారతీయుని కోసం సరసమైన, అనేక ఫీచర్లు కలిగిన కవరేజ్ను అందించడం ద్వారా మేము ఆరోగ్య ఆర్థిక భద్రత అందరికీ అందుబాటులో ఉండే విధంగా, సముచితంగా ఉండే విధంగా మరియు వ్యక్తిగతంగా చేస్తున్నాము. ఆరోగ్య సంరక్షణ భద్రత అనేది ఒక విశేషాధికారంలాగా కాకుండా ప్రతి భారతీయునికి ఒక హక్కుగా ఉండాలి అని మేము నమ్ముతాము, దానిని సాకారం చేసే దిశలో

## యువతి అదృశ్యం

హయత్ నగర్, మేజర్ న్యూస్: గొడవ పడి వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కి వచ్చి యాదాద్రి జిల్లా, భువనగిరి, సంతోష్ నగర్ కు చెందిన వేముల సాయికుమారి కొంతకాలంగా ఆరోగ్యం బాగాలేనందున పెద్ద అంబర్పేట చర్చికి అప్పుడప్పుడు వచ్చివెళ్తున్న క్రమంలో ఈ నెల 13న తన తల్లి అంజమ్మతో చర్చికి వచ్చి అక్కడనే నిద్రించారు. 16 న మధ్యాహ్నం 12:30 కు తన తోపాటు వచ్చిన తల్లి అంజమ్మతో సాయికుమారి చిన్న గొడవ పడి చెప్పకుండా చర్చి నుండి వెళ్లిపోయింది. అంజమ్మ కూతురు వస్తుందని ఎదురు చూసి రాకపోయే వరకు భువనగిరి ఇంటికి వెళ్లి చూసి, అక్కడికి రాలేదని నిర్ధారించుకొని శుక్రవారం హయాత్ నగర్ పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## ఘనంగా గండిపేట రిధిరా రిట్రీట్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని గండిపేటలోని రిధిరా రిట్రీట్లో రిధిరా గ్రూప్ ఎంతో ఆకర్షణీయంగా, ఆనందదాయకంగా వేడుకలు నిర్వహించింది. "ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగా" అనే నేపథ్యంతో జరిగిన ఈ కార్యక్రమం, ప్రకృతి ఒడిలో శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను అందించేదిగా నిలిచింది. ఆడ్వాన్స్డ్ యోగా గురువు వికాస్ షెనాయ్ నేతృత్వంలో సాగిన యోగా, స్పా సెషన్లు పాల్గొన్న అతిథులను ప్రశాంతతలోకి తీసుకెళ్లాయి. బుద్ధిపూర్వక శ్వాసక్రియలు, శరీర కదలికలతో పాటు "బ్రీత్ ఎ స్ట్రెచ్ ఎ రీకనెక్ట్" అనే భావనతో పరస్పర చర్చలు జరగడం విశేషం. యోగా మ్యాట్లపై సౌకర్యవంతంగా కూర్చున్న అతిథులు ఆత్మసంపర్కాన్ని పునఃప్రారంభించారు. వెల్నెస్ కోచ్ ఆమని రెడ్డి అందించిన పోషకాహార మార్గదర్శకాలు, ఓడ్ స్పా ద్వారా అందించిన ఫుట్ మసాజ్‌లు మరియు రిలాక్సింగ్ చికిత్సలు పాల్గొన్నవారికి పునరుత్తేజాన్ని ఇచ్చాయి. అంతేకాదు, సౌండ్ హీలర్ కావ్య భగ్‌చందాని నేతృత్వంలో సాగిన సింగింగ్ బౌల్స్ ధ్వను లతో ధ్యాన ప్రయాణం ప్రశాంతతను ప్రసాదించింది. సితార్, సంతూర్, తబలా వాయిద్యాలతో ప్రత్యక్ష సంగీత ప్రదర్శన విన్న వారిని మైమరిపించింది. తర్వాత నిర్వహించిన ఆరోగ్యకరమైన హైటీ ద్వారా అతిథులు శరీరానికీ, ఆత్మకూ తృప్తి పొందారు. ఈ సందర్భంగా రిధిరా గ్రూప్ వ్యవస్థాపకుడు రితేష్ మస్తీపురం మాట్లాడుతూ, "వెల్నెస్ అనేది ఒక జీవనశైలి. ఇది యథేచ్ఛగా కాక, ఉద్దేశపూర్వకంగా జరగాలి. రిధిరా అందిస్తున్న అనుభవం ఇందుకు మారు మోగు తోంది," అన్నారు. వెల్నెస్ ఆధారిత ఆతిథ్యంలో రిధిరా గ్రూప్ తన ప్రాధాన్యతను మరోసారి చాటింది. రిధిరా రిట్రీట్, ఓడ్ స్పా, రిధిరా వెల్నెస్ రియల్ ఎస్టేట్ వంటి విభాగాల ద్వారా ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఒకే వేదికపై కలిపి, సంపూర్ణ అనుభూతిని అందిస్తోంది. హైదరాబాద్ పరిధిని దాటి దేశవ్యాప్తంగా వెల్నెస్ విహారయాత్రలకు కొత్త దారులు వేసేందుకు ఈ గ్రూప్ సిద్ధంగా ఉంది.

## రాష్ట్ర ప్రభుత్వం గొందళి సమాజ సంఘంను బీసీ జాబితాలో చేర్చాలి : ఏక్‌నాథ్ దున్గే



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఇప్పుడిప్పుడే తమ పిల్లలు పై చదువులు చదువుతున్నారని, మా పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం గొందళి సమాజ సంఘంను బీసీ జాబితాలో చేర్చడం వల్ల వారికి క్యాస్ట్ సర్టిఫికెట్లు, కులం సంఘం, భవనాలు తదితర సర్టిఫికెట్లు ప్రభుత్వ నుండి అందుతాయని, రాష్ట్ర ప్రభుత్వం గొందళి సమాజ సంఘంను బీసీ జాబితాలో చేర్చాలని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను కోరారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దున్గే సంఘం సభ్యులు గొందలి సంఘం కళాకారులతో ఖైరతాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను కలిశారు. ఈ సందర్బంగా గొందళి సమాజ్ సంఘంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బీసీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏక్ నాథ్ మాట్లాడుతూ గొందళి సమజ్ సంఘం పడుతున్న ఇబ్బందులను బీసీ కమిషన్ ముందు గొందళి సంఘం కళాకారులతో వివరంగా ఆటపాటలతో చూపించారు. బీసీ జాబితాలో తమ కులం లేకపోవడంతో తమ పిల్లలు, తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. చాలా ఏళ్లుగా తమ గోడు వెల్లబోసుకుంటున్నామని గత ప్రభుత్వంలో సైతం వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ సంఘమును బీసీ జాబితాలో చేర్చి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇందుకు స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొందళి సమజ్ సంఘం సభ్యులు, కళాకారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 150వ సారి శబరిమల యాత్ర పూర్తిచేసుకున్న వి ఎస్ వి రమణ గురుస్వామిలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ ఫతేనగర్ కు చెందిన వి ఎస్ వి రమణ గురుస్వామి 150వ సారి శబరిమల యాత్ర చేసి అయ్యప్ప స్వామిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా వారి శిష్యులు మాట్లాడుతూ బి ఎస్ వి రమణ గురుస్వామి 1990లో మొదటి సారి అయ్యప్ప మాలధారణ చేసి, కన్నె స్వామిగా ప్రతి మాసం యాత్ర చేస్తున్నారని తెలిపారు. శుక్రవారంతో వారి ప్రయాణం 150వ సారి శబరిమల వెళ్లి స్వామివారిని దర్శించుకోవడం వారి శిష్యులుగా మాకు కూడా ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# వినాయక్ నగర్, ఓల్డ్ నేరేడ్ మెట్‌లలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :వినాయక్ నగర్ , ఓల్డ్ నేరేడ్ మెట్ లలో శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్ర మాలలో ఆయన పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ...

నేరేడ్ మెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చేతులు మీదుగా పుస్తకాలు, యూనిఫామ్, పెన్సిల్ కిట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు జయప్రద, నాయకులు బద్దం పరశురామిరెడ్డి,మేకల రాము యాదవ్, గుత్తి చందు తదితరులు పాల్గొన్నారు

సీసీ కెమెరాలు ప్రారంభం...

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్ లో స్థానిక యువకుడు ముద్దం సంపత్ యాదవ్ ఆర్థిక సహాయంతో ఏర్పా టు చేసిన కమ్యూనిటీ హాల్, సీసీ కెమెరాల ను శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే,ఈ కార్యక్రమ నిర్వాహకుడు ముద్దం సంపత్ యాదవ్ ను అభినందిం చారు. కాలనీలోని నాలాలో వ్యర్థాలను పేరు కుపోయి నీటి సరఫరాకు అడ్డంకిగా మారింద ని సిబ్బంది చేత తొలగింప చేయాలని కాలనీ వాసులు, ఎమ్మెల్యేను కోరారు.దీనికిఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుధాకర్, సంతోష్ కుమార్,పండరీ రావు, కుమార్, మనోహర్ రావు, రాధాకృష్ణ, వికాస్ జాదవ్, వేణుగోపాల్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశు రాంరెడ్డి, తులసీ సురేష్, సర్వేష్ యాదవ్, హేమంత్ రెడ్డి, గోపాల్, బాలకృష్ణ, పేపర్ శీను, చందు,రాము యాదవ్, హేమంత్ పటేల్, నర్సింగరావు, వాసు, సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారుబాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ... ఓల్డ్ నేరేడ్ మెట్ కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గంగాధరి కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైనాడు. ఈ విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి శుక్రవారం గంగాధర్ కృష్ణ నివాసానికి వెళ్లి పరామర్శించారు.




# డివిజన్ అభివృద్ధే లక్ష్యం : కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : డివిజన్ అభివృద్ధే తన లక్ష్యంమని డివిజన్లోనే ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ తెలిపారు. శుక్రవారం 128 చింతల్ డివిజన్ రోడమేస్త్రీ నగర్ బి లో రూ. 22లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో పాదయాత్రలో మా దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని, దానిలో భాగంనే ఈ రోడ్డు పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి, సిసి రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్, ఎన్ ఏ సి ఏఈ నాగరాజు, సీనియర్ నాయకులు శేఖర్ రావు, బస్వారాజు, షఫీ, షబ్బీర్, ఇస్మాయిల్, వాహబ్, నయీమ్, యూసఫ్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# సనత్ నగర్ అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి



-టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ

అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. నియోజకవర్గంలో రూ.46.2లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా తాను నియోజకవర్గ అభివృద్ధికి పని చేస్తున్నానని పేర్కొన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఉత్తమంగా నిలపడం తన లక్ష్యమని స్పష్టం చేశారు.తన లక్ష్యానికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో పాండు గౌడ్,నారాయణ,అనిత,కృష్ణ ముదిరాజ్,జగదీశ్,జీవిల్ రమేశ్,శ్రవణ్, శ్రీనివాస్,లవ,శ్యామ్,ఎంపీ సునీల్,యూత్ కాంగ్రెస్ నేతలు శ్రవణ్,సౌభాగ్య,హరి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# ట్రాఫిక్ సమస్యలు-వాటి పరిష్కారం మార్గాలపై ప్రత్యేక సమీక్షా సమావేశంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ అధ్యక్షతన,నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. డి. జోయల్ డేవిస్ ఆధ్వర్యంలో నగరంలో ట్రాఫిక్ సమస్యలు,వాటి పరిష్కార మార్గాలపై శుక్రవారం ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు డి.సి.పి.లు బి.కె. రాహుల్ హెగ్డే, ఎన్.ఆశోక్‌కుమార్,వేంకటేశ్వర్లు,అదనపు డి.సి.పి.లు, ఏ.సి.పి.లు,ఇన్స్పెక్టర్లు అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఎస్.ఐ.లు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రత్యేకంగా నగరంలో ట్రాఫిక్ నియంత్రణ,నిర్వహణ ప్రాథమిక సూత్రాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ గత ఏడాదివరకు నగరంలో వాహనాల సగటువేగం 17నుంచి 18 కిలోమీటరల ఉండేదని,ప్రస్తుతం అది 24నుంచి 25 కి.మీ.కు పెరిగిందని,ప్రతి రోజు సుమారు 1600 కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయని,మూడు కమీషనరేట్ల పరిధిలో కలిపి ఒక్క రోజుకు 91 లక్షల వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయన్నారు. ఆపరేషన్ రోప్‌ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని,దీన్ని శాస్త్రీయ పద్ధతిలో బలోపేతం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం 80శాతం సిగ్నల్స్ ఆటో మోడ్‌లో నడుస్తున్నాయని,దీనివల్ల ట్రాఫిక్ త్వరగా క్లియర్ అవుతుందని,ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధింపులో సంఖ్యకు కాకుండా నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాబోయే వర్షాకాలంకోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, హైడ్రా,బల్దియా,పోలీస్ శాఖలు సమన్వయంతో ముందుకు వస్తున్నాయని,నగరంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులవల్ల అవాంతరాలు చాలా ఎక్కువగా ఉన్నాయని,దానిపై కూడా యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాము : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ : బ్యంగి గోవర్ధన్



కొంపల్లి మేజర్ న్యూస్ : మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపా ధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని బ్యంగి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కైసర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు స్కూల్ బాగ్స్ నోట్ బుక్స్ లేక వారు ఇబ్బంది పడుచున్నారని వారికి సహాయం చేయవలిసిందిగా స్థానిక నాయకులూ చందు అభ్యర్థనతో బిజెపి నాయకులు రిటైర్డ్ ఎస్పై రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రెసిడెంట్ బ్యంగి గోవర్ధన్ స్పందించారు. ఆయన శుక్రవారం పిల్లకు బ్యాగులు, బుక్కులు ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులంతా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి, హెడ్మాస్టర్ ఉషశ్రీ, బీజేపీ నాయకులు మురళి కృష్ణ, కృష్ణ, శ్రీనివాస్, బాలకృష్ణ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ప్రోత్సాహంతో మన్సూరాబాద్ అభివృద్ధి





హయత్ నగర్, మేజర్ న్యూస్: మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ప్రోత్సాహంతో మన్సూరాబాద్ డివిజన్ అభివృద్ధి చేస్తున్నామని డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు. శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కలిసి ప్రగతి నగర్ కాలనీలో రూ.74.50 లక్షలతో నిర్మించిన సీనియర్ సిటిజన్స్ సంక్షేమ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సహారా స్టేట్స్ కాలనీలో రూ. 61.50 లక్షలతో బీటీ రోడ్ల పునరుద్ధరణ పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, కొత్త రవీందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి, సయ్యద్ జానీ, వీరారెడ్డి, శ్రీకాంత్, సత్యనారాయణ, రాఘవేందర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : బాలాజీనగర్ పరిధిలోని జూన్ 21వ తేదీ శనివారం కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని చెట్లకు పెరిగిన కొమ్మలు విద్యుత్ తీగలకు అంతరాయం కలగకుండా చూసేందుకు శుక్రవారం చెట్ల నరికివేత కార్యక్రమాన్ని చేపట్టామని ఎఇ భీమలింగప్ప తెలిపారు. 11 కెవి ఆర్‌వి లక్ష్మి ఫీడర్ (సైబర్ సిటీ ఎస్ఎస్) నుంచి ఉదయం 10 గంటల నుంచి 10.30 గంటల వరకు న్యూ బాలాజీనగర్, వివేక్‌నగర్, పీపుల్స్ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో కరెంటు సరఫరాల్లో అంతరాయం ఉంటుందని తెలిపారు. 11 కెవి హబీబ్‌నగర్ ఫీడర్ (సైబర్ సిటీ ఎస్ఎస్) సమయం మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 3.30 వరకు హబీబ్‌నగర్, మజీద్, పవర్‌నగర్ పార్కు, ప్రగతినగర్, వసుంధరా ఆసుపత్రి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. మూసాపేట్ ఫీడర్ (సైబర్‌సిటీ ఎస్ఎస్) సమయం మధ్యాహ్నం 3.30 నుంచి 4.00 వరకు మూసాపేట్ వార్డు కార్యాలయం, గూడ్స్ షెడ్ రోడ్, శివ శక్తి నగర్, 11.కెవి పుల్లారెడ్డి ఫీడర్ (సైబర్ సిటీ ఎస్ఎస్) సమయం మధ్యాహ్నం 4.00 నుంచి 4.30 వరకు ఎమ్ఆర్ ఫిక్సింగ్, వినీలి ఎస్ఎస్ ఏరియా పుల్లారెడ్డి కంపౌండ్, సేవాలాల్ నగర్, మెజెస్టిక్ విల్లా ప్రాంతాల్లో కరెంటు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని అభ్యర్థించారు. అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల తదనంతరం

● వారసులు హక్కుదారులుగా ప్రభుత్వం ప్రొసీడింగ్ ఇవ్వాలి ● దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అశోక్ ఉక్కుల డిమాండ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు మృతిచెందిన సందర్భాల్లో, వారి కుటుంబ సభ్యులకు ఆ ఇళ్లపై హక్కును గుర్తించి ప్రొసీడింగులు ఇవ్వాలని దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అశోక్ ఉక్కుల డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు ఇప్పటికే ఎన్నో చోట్ల చోటుచేసుకుంటున్నాయని, మృతుల కుటుంబాలు మున్సిపల్ కార్యాలయాలు, మండల తహసీల్దార్ మరియు జిల్లా కార్యాలయాల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నారని తెలిపారు. ఏడాది నుంచి సంత ప్రొసీడింగ్‌లు ఇవ్వకపోవడం వల్ల బాధిత కుటుంబాలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం నిర్మించిన ఇళ్లు నిజంగా వారసులకు వెళ్లాలంటే, వారికి అధికారిక ధృవీకరణ పత్రాలు (ప్రొసీడింగులు) ఇవ్వాలని కోరారు. లబ్ధిదారుడు చనిపోయిన తర్వాత వారి ఇంటిపై కుటుంబ సభ్యులకు హక్కు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ విషయాన్ని ఇబ్రహీంపట్నం నియోజక వర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పునరాలోచించి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఇంటి నిర్మాణంలో 400 ఎస్ ఎఫ్ టి కన్నా తక్కువగా ఇళ్లు నిర్మించవద్దని, ప్రభుత్వం నిర్దేశించిన 600 ఎస్ ఎఫ్ టి మేరకు నిర్మించాల్సిందిగా నిబంధనలు మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎలక్ట్రానిక్స్‌లో డాక్టర్ పి.లావణ్యకు పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర (ఎలక్ట్రానిక్స్) విభాగం పరిశోధక విద్యార్థిని పిల్లలమర్రి లావణ్య డాక్టరేట్ కు అర్హత సాధించారు.ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) అప్లికేషన్ డొమైన్లలో వివిధ వైర్ లెస్ నెట్ వర్కుల సెన్సార్ ఇంటిగ్రేషన్, అమలు,లోరా సిగ్నల్ల దృఢత్వ విశ్లేషణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ.వీ. సుబ్బారెడ్డి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఐవోటీ సాంకేతికతలో వేగవంతమైన పురోగతికి ప్రతిస్పందనగా, డాక్టర్ లావణ్య అధ్యయనం, స్మార్ట్ సిటీల కోసం ఒక నూతన, అప్లికేషన్-ఆధారిత పరిష్కా రాన్ని అందిస్తుం దన్నారు. వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పర్యవేక్షణను లోరా, లోరావాన్ సాంకేతికతల ఆధారంగా ఖర్చు-సమర్థవంతమైన, శక్తి-సమర్థవం తమైన ఎల్పిడబ్ల్యు ఏఎన్ వ్యవస్థ ద్వారా సమగ్రపరుస్తుందని తెలిపారు. ఈ వ్యవస్థ యొక్క బలమైన నిర్మాణం సజావుగా రిమోట్ యాక్సెస్ కోసం క్లౌడ్ ఇంటిగ్రేషన్ తో 4.5 కిలోమీటర్ల వ్యాసార్థంలో ఆరోగ్యం, గాలి నాణ్యత డేటాను నిజ-సమయ పర్యవేక్షణను అనుమతిస్తుందని వివరించారు. నైవ్ బేయ్స్, ఏఎన్ఎన్, సీఎన్ఎన్,ఎల ్ఎస్టిఎమ్ వంటి అధునాతన మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్ లను ఉపయోగించుకుని, ఆమె పరిశోధన ప్రిడిక్టివ్ హెల్త్ కేర్ విశ్లేషణ, పతనాన్ని గుర్తించడం, చురుకైన గాలి నాణ్యత అంచనాను అనుమతిస్తుందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధుల జనాభా, కాలుష్య-పీడిత ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుస్తుం దన్నారు. అదనంగా, బ్లాక్ చెయిన్ సాంకేతికత ఏకీకరణ ఐవోటీ నెట్ వర్కులలో సురక్షితమైన డేటా పంపిణీ, సమగ్రతను నిర్ధారిస్తుందని తెలియజేశారు.డాక్టర్ లావణ్య సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, భౌతికశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ లావణ్య సాధించిన విజయం ఎంతో గర్వంగా ఉందని,విద్యా, పరిశోధన ప్రయత్నాలలో ఆమె విజయం సాధించాలని వారు అభిలషించినట్టు తెలియజేశారు.

# హిమాయత్ నగర్‌లో ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి హిమాయత్ నగర్ లోని పలు బేకరీలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. శుక్రవారం కేక్ జోన్, కే యండ్ సి, బ్రౌన్ బియర్ బేకరి ల్లో తనిఖీలు నిర్వహించారు. అనుమతి పత్రాలు, వివిధ పదార్థాల మ్యానుఫ్యాక్చరింగ్ డేట్, క్వాలిటీ, వంట గదులను పరిశీలించారు. వంట గదులు శుభ్రంగా లేకపోవడం, కేకులను తయారు చేసే ప్రాంతంలో ఈగ లు తిరుగుతుండడాన్ని గమనించారు. పరిశుభ్రత తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని సూచించారు. కొన్ని రకాల ఆహార పదార్థాలను టెస్టుల కోసం సేకరించారు. బ్రౌన్ బీయర్ లో పలువురు వినియోగదారులు మంచినీటి సదుపాయం, ఏసి వినియోగాలపై ఫిర్యాదు చేశారు. ఇన్స్పెక్టర్ స్వాతి ఫిర్యాదులపై పునః సమీక్ష చేసుకొని వినియోగదారులు కోరిన ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా 'రాహుల్ గాంధీ' జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి హ్యాపీ బర్త్ డే రాహుల్ జీ...అంటూ కాంగ్రెస్ నాయ కులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ , సీని యర్ నాయకులు చంద్రశేఖర్, లక్ష్మికాంత్ రెడ్డి,గున్నాల అరుణ్ గౌడ్, దేవసహాయం, పోతుల వినోద్ యాదవ్, నయూమ్ ఖాన్, పిట్టల నాగరాజు, మంద భాస్కర్, శ్రీనివాస్ నాయి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సుదర్శన్ రావు జయంతి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మాధవరం సుదర్శన్ రావు 67 వ జయంతి పురస్కరించుకుని, కూకట్ పల్లి, మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్డులో ని,సుదర్శన్ రావు విగ్రహం వద్ద కుటుంబ సభ్యులు,అభిమానుల మధ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుమారుడు మాధవరం అభిలాష్ రావు అల్లుడు సురభి నవీన్ రావు, ఉద్యమ కారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘునందన్ నేత ఆధ్వర్యంలో, సుమారుగా 1500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్జల నాగేష్, కపిల్ రాజు, మాధవరం దేవేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు

# రాచమల్ల సాయికుమార్‌కు డాక్టరేట్



ఎల్బీనగర్ ,మేజర్ న్యూస్: మోటివేషనల్ స్పీకర్ రాచమల్ల సాయికుమార్ కు గౌరవ డాక్టరేట్ అందజేసింది. జర్నలిజం అండ్ మోటివేషనల్ విభాగంలో చేసిన విశిష్టమైన సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో సీనియర్ జర్నలిస్ట్, ఈ సందర్భంగా రాచమల్ల సాయికుమార్ మాట్లాడుతూ, తనకు డాక్టరేట్ రావడం ఎంతో సంతోషంగా ఉందని పూర్వజన్మ సుకృతమని,ఈ డాక్టరేట్ తో ఇంక సమాజానికి ఏదైనా చేయాలనే ఉత్సాహం కలుగుతుందని అన్నారు. తనకి డాక్టరేట్ అందజేసిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి డిగ్రీ, జర్నలిజం పూర్తి చేసుకుని ఆ తర్వాత ఎన్నో అవమానాలు అట్టడుగునా ఆటంకాలు ఎదుర్కొని నిర్విరామంగా సమాజానికి కృషి చేస్తూ 13ఏళ్లు ఎన్నో ఓటమిల అనంతరం తన సేవలను ఇంకా కొనసాగిస్తున్నందుగాను వాటిని గుర్తించి ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందజేసిందని అన్నారు.

# ఉద్యమకారులారా తరలిరండి

## జయశంకర్ సార్‌ను స్మరించుకుందాం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జ్ఞాపకాలకు 14 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయనను స్మరించుకునే సమయం ఆసన్నమైందని మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్, రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు నెల్లోజు సాల్వాచారి పిలుపునిచ్చారు. ఆ మహనీయుని యాది చేసుకుంటూ తెలంగాణ ఉద్యమ కారులు తెలంగాణ మేధావులు వివిధ కుల సంఘాల పెద్దలు అభిమానులు పెద్ద ఎత్తున శనివారం 9 గంటలకు ఎల్బీనగర్ నియోజకవర్గం మహనీయుల ప్రాంగణం వద్ద ఆ మహాత్ముని కి ఘన నివాళి ఇచ్చి ఆయనను స్మరించుకుం దామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఉద్యమాభివందనాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కదలి రావాలని కోరారు.